**రిపోర్టర్లు కావలెను**

పత్రికా రంగంలోకి అడుగుపెట్టి 12 వసంతాల పూర్తి చేసుకుని ప్రింటింగ్ కాబోతున్న మన శ్రీ చక్ర పేపర్ నందు కడప, చిత్తూరు, అనంతపురం, కర్నూలు జిల్లా నందు జిల్లా బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్లు డివిజనల్ రిపోర్టర్లు మండల రిపోర్టర్లు కావలెను.

స్టేట్ బ్యూరో : 9963361675



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY



**రిపోర్టర్లు కావలెను**

రాష్ట్రవ్యాప్తంగా ప్రింటింగ్ రంగంలోకి అడుగుపెట్టిన మన శ్రీ చక్ర పేపర్ ఇప్పుడు మన గుంటూరు విజయవాడ మరియు వెస్ట్ గోదావరి జిల్లాల నందు బ్యూరో ఇన్ చార్జీలు స్టాఫ్ రిపోర్టర్లు మరియు మండల రిపోర్టర్ కావలెను

స్టేట్ బ్యూరో : 9963361675



సంపుటి 7 | సంచిక 283 | కర్నూలు | సోమవారం, 26 ఫిబ్రవరి 2024 | పేజీలు 8 | వెల రూ. 5.00

Published from Kurnool | Vijayawada | Ananthapuramu | Kadapa | Chittoor | Nellore | Prakasham | East Godavari | West Godavari | Hyderabad



# గెలుపే లక్ష్యం... అభ్యర్థుల పనితీరుపై ప్రతి వారం సర్వే : చంద్రబాబు

**అమరావతి, ఫిబ్రవరి 25 (శ్రీచక్ర) :**

తొలి జాబితాలో సీట్లు పొందిన అభ్యర్థుల పనితీరు సరిగా లేకుంటే మార్చేందుకు ఎంత మాత్రం వెనుకాడనని తెదేపా అధినేత చంద్రబాబు హెచ్చరించారు. 94 మంది అభ్యర్థులతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించిన చంద్రబాబు.. ప్రతి వారం పనితీరు పర్యవేక్షిస్తానని స్పష్టం చేశారు. ఎన్నికల వరకు ప్రతివారం రోజులకు ఒక సర్వే చేయిస్తా.. తేడా వస్తే వేటు తప్పదని తేల్చిచెప్పారు. టికెట్లు వచ్చేశాయనే నిర్లక్ష్యం తగదని స్పష్టం చేశారు. వచ్చే 40 రోజులు అత్యంత కీలకమన్న చంద్రబాబు.. ప్రభుత్వ విధానాలతో పాటు స్థానిక ఎమ్మెల్యేల పనితీరును ఎండగట్టేలా కార్యక్రమాలు రూపొందించుకోవాలని సూచించారు. జనసేన కేడర్‌తోనూ సమన్వయం చేసుకుంటూ ఎన్నికలకు వెళ్లాలని పిలుపునిచ్చారు. 5కోట్ల మంది రాష్ట్ర ప్రజల భవిష్యత్ కోసం తెదేపా-జనసేన పొత్తులో పోటీ చేస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రయోజనాలే ప్రధానంగా, గెలుపే లక్ష్యంగా పార్టీ అభ్యర్థుల ఎంపిక జరిగిందన్నారు. గతంలో ఎప్పుడూ ఇంత ముందుగా అభ్యర్థుల ప్రకటన జరగలేదని గుర్తు చేశారు.

**సమన్వయంతో పనిచేయాలి..**

పార్టీ అభ్యర్థులకు సైతం ప్రజల మద్దతు, ఆమోదం ఉండాలని కొత్త విధానం ద్వారా అభ్యర్థులను ఎంపిక



చేశానని స్పష్టం చేశారు. ఎవరైనా అసంతృప్తితో ఉంటే ఒకటికి పది సార్లు స్వయంగా వెళ్లి కలవాలని స్పష్టం చేశారు. తానే అభ్యర్థిని కదా అని ఇగోతో వ్యవహరిస్తే కుదరదన్నారు. తటస్థులను కలిసి రాష్ట్రానికి జరిగిన నష్టాన్ని వివరించి అన్ని వర్గాల మద్దతు కోరాలని సూచించారు. జనసేన మిత్ర పక్షం కాబట్టి, ఆ పార్టీ నేతలను కలుపుకొని పోవాలని తేల్చి చెప్పారు. జనసేన శ్రేణులు మీతో కలిసి ప్రయాణం చేసేలా సమన్వయంతో వ్యవహరించాలని దిశానిర్దేశం చేశారు. 1.3 కోట్ల మంది నుంచి అభిప్రాయాలు తీసుకుని, సర్వేలు పరిశీలించి, సుదీర్ఘ కసరత్తు చేసి అభ్యర్థుల ఎంపిక చేశానని వివరించారు.

# దేశంలో మరో భారీ డ్రగ్స్ రాకెట్ గుట్టురట్టు



**దిల్లీ, ఫిబ్రవరి 25 (శ్రీచక్ర) :**

దేశంలో మరో భారీ డ్రగ్స్ రాకెట్ గుట్టురట్టయ్యింది. దిల్లీ పోలీసులు, ఎన్‌సీబీ సంయుక్తంగా చేపట్టిన ఆపరేషన్‌లో అంతర్జాతీయ డ్రగ్ నెట్‌వర్క్‌ను అధికారులు ఛేధించారు. ఈ వ్యవహారంలో తమిళనాడులోని ఓ ప్రముఖ సినీ నిర్మాత కీలక సూత్రధారిగా పోలీసులు గుర్తించారు. ప్రస్తుతం అతడు పరారీ ఉన్నట్లు తెలుస్తోంది. పోలీసుల కథనం ప్రకారం.. సూడోపెడ్రిన్‌కు ఇతర దేశాల్లో డిమాండ్ ఎక్కువ. మెథాంఫేటమిన్ తయారీలో దీన్ని వినియోగిస్తారు. న్యూజిలాండ్, ఆస్ట్రేలియాలో కిలో రూ. 1.5 కోట్లకు విక్రయిస్తున్నారు. ఆ దేశాలకు పెద్ద మొత్తంలో సూడోపెడ్రిన్ పంపుతున్నట్లు ఎన్‌సీబీ సమాచారం అందుకుంది. దీనిని హెల్త్ మిక్స్ పౌడర్స్, కొబ్బరి సంబంధిత ఆహార ఉత్పత్తులతో కలిపి సముద్ర మార్గాల్లో రవాణా చేస్తున్నట్లు గుర్తించారు. దీంతో ఈ డ్రగ్ మాఫియా కదలికలపై ఎన్‌సీబీ నిఘా పెట్టింది. ఈ క్రమంలోనే సరకును ఆస్ట్రేలియాకు పంపడానికి ప్రయత్నిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఫిబ్రవరి 15న పశ్చిమ దిల్లీలోని దారాపుర్‌లోని గోదాంలో తనిఖీ చేపట్టారు. ఈ కేసులో ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. వీరి నుంచి 50 కిలోల సూడోపెడ్రిన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ నెట్‌వర్క్ భారత్ సహా మలేషియా, న్యూజిలాండ్, ఆస్ట్రేలియాలకు విస్తరించినట్లు విచారణలో తేలింది. ఈ ముఠా ఇప్పటి వరకు 3,500 కిలోల సూడోఫెడ్రిన్‌తో ఉన్న 45 పార్శిళ్లను ఎగుమతి చేశారని.. దీని విలువ రూ. 2 వేల కోట్లకు పైగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో తమిళ సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖ నిర్మాత కీలక పాత్ర పోషించినట్లు సమాచారం. ప్రస్తుతం పరారీలో ఉన్న అతడిని పట్టుకునేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. త్వరలోనే అతడి ఫొటోను విడుదల చేస్తామని పోలీస్ అధికారులు చెప్పారు.

# వృద్ధాప్యంలో స్థిరాస్తే ఆసరా

## హైదరాబాద్ ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ కమీషనర్ కిషన్







**కర్నూలు, ఫిబ్రవరి 25 (శ్రీచక్ర) :**

ప్రతి ఒక్కరికి వృద్ధాప్యంలో స్థిరాస్థి కొండంత ఆసరాను ఇస్తుందని హైదరాబాద్ ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ కమీషనర్ కిషన్ అన్నారు. ఆదివారం శ్రీ అపరాజిత హొమ్స్ వారి శ్రీ వారాహి సెవెన్ హిల్స్ టౌన్షిప్ బ్రౌచర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా హైదరాబాద్ ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ కమీషనర్ కిషన్, ప్రభుత్వ విద్యాశాల అనస్తిషియా అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రామ్ శివనాయక్, శ్రీఅపరాజిత హొమ్స్ మేనేజింగ్ పార్టనర్ గూడూరు గోపాల్, శ్రీచక్ర మీడియా గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు శ్రీ అపరాజిత హొమ్స్ పార్టనర్ డా. కె.హరినాథ్ రెడ్డి హాజరై బ్రౌచర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ కమీషనర్ కిషన్ మాట్లాడుతూ నేడు ప్రతి ఒక్కరు విందులు, విళాశాల కోసం తాము కష్టపడి సంపాదించిన డబ్బును అనవసరంగా వృధా చేస్తున్నారని దాని బదులుగా స్థిరాస్తిని కొని పెట్టుకుంటే వృద్ధాప్యంలో ఎవ్వరిపై ఆధారపడాల్సిన అవసరం లేదని అన్నారు. ఒక్కసారి ఆస్తి కొని పెడితే మార్కెట్లో దాని విలువ రెట్టింపు అవుతుందని అన్నారు. ప్రభుత్వ వైద్యశాల అనస్తిషియా అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రామ్ శివనాయక్ మాట్లాడుతూ ఐటీ, ప్రభుత్వ, తదితర సేవా రంగాల్లో పని చేస్తున్న వారికి స్థిరాస్తి కొని పెడితే భవిష్యత్ లో తమ సొంతింటి కలను సాకారం చేసుకోవచ్చన్నారు. శ్రీ అపరాజిత హొమ్స్ మేనేజింగ్ పార్టనర్ గూడూరు గోపాల్, శ్రీ చక్ర మీడియా గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు శ్రీ అపరాజిత హొమ్స్ పార్టనర్ కె.హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ రహదారి, విమానాశ్రయంకు సమీపానా సువిశాలమైన, ఆహ్లాదకరమైన ప్రదేశంలో ఉన్న శ్రీవారాహి సెవెన్ హిల్స్ టౌన్షిప్లో సొంతింటి కలను నెరవేర్చుకొనే వారికి ఇది సువర్ణ అవకాశం అన్నారు. టౌన్షిప్లో స్థిర పడే వారికి అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండటంతో ప్రశాంతమైన జీవితాన్ని గడపవచ్చు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నేహా కన్స్ట్రక్షన్స్ అధినేత నీలంశంకర్, అవంతిక కన్స్ట్రక్షన్ అధినేత సతీశ్ బాబు, ఎం ఎస్ లైఫ్ స్టీల్ డీలర్ మురళీధర్ రెడ్డి, రియల్ ఎస్టేట్ వ్యాపారులు వేణు గోపాల్, జి.శ్రీకాంత్, అహ్మద్ హుస్సేన్, శ్రీదర్, బిస్పీ పార్టీ నాయకులు వనుమలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎంతో ప్రజాదరణ పొందిన 'మన్ కీ బాత్' కు మూడు నెలల విరామం



**ఢిల్లీ, ఫిబ్రవరి, 25 (శ్రీచక్ర) :**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రతి నెలా చివరి ఆదివారం దేశ ప్రజలనుద్దేశించి చేసే రేడియో ప్రసంగం 'మన్ కీ బాత్' ఎంతో ప్రజాదరణ పొందిన విషయం తెలిసిందే. వచ్చే రెండు, మూడు నెలల్లో జరగనున్న లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా ఈ కార్యక్రమానికి మూడు నెలల పాటు విరామం ఇస్తున్నట్లు ప్రధాని మోదీ వెల్లడించారు. తాజాగా 110వ ఎపిసోడ్‌లో ప్రసంగించిన ఆయన.. గతంలో మాదిరిగానే ఈ మార్చిలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చే అవకాశం ఉందన్నారు. 'ఇప్పటివరకు నిర్వహించిన 110 ఎపిసోడ్‌లు ప్రభుత్వంతో ఎటువంటి ప్రమేయం లేకుండా నిర్వహించాం. దేశ సామూహిక శక్తి, విజయానికి ఈ ప్రసారం అంకితం' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇది ప్రజల కార్యక్రమమని, ప్రజల కోసం ప్రజలచే రూపుదిద్దుకుందన్నారు. తదుపరి నిర్వహించేది 111వ ఎపిసోడ్ అని.. ఈ సంఖ్యకు విశిష్టత ఉందన్నారు. ఇంతకంటే గొప్ప విషయమేముంటుందని చెప్పారు. ఇదిలా ఉంటే, 2019 సార్వత్రిక ఎన్నికల సమయంలోనూ 'మన్ కీ బాత్' కార్యక్రమానికి విరామం ఇచ్చిన విషయం తెలిసిందే.

## జలజీవన్ మిషన్ కింద తాగునీటి సమస్య పరిష్కారానికి బోర్



**పెద్దకడబూరు, ఫిబ్రవరి 25 (శ్రీచక్ర) :**

పెద్దకడబూరు మండల పరిధిలోని నౌలేకల్ గ్రామంలో గ్రామ సర్పంచ్ పల్లవి నరేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో జలజీవన్ మిషన్ కింద ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి సహకారంతో ఆదివారం తాగునీటి బోర్ వేశారు. గ్రామ వైసీపీ నాయకులు హనుమప్ప, అంజినయ్య, శరణప్ప, బసవరాజు, వెంకటేష్, హనుమంతు, నాగరాజు ప్రత్యేక పూజలు నిర్వహించి బోర్ వేయించారు. వేసవి కాలంలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు గ్రామ సర్పంచ్ పల్లవి నరేష్ కుమార్ స్పష్టం చేశారు. గ్రామ ప్రజలకు మౌళిక వసతుల కల్పనయే లక్ష్యంగా పని చేస్తామని తెలిపారు.

## సమగ్ర అభివృద్ధి బీజేపీతో సాధ్యం



- మంత్రాలయం బీజేపీ ఇంచార్జీ విష్ణువర్ధన్ రెడ్డి

**పెద్దకడబూరు, ఫిబ్రవరి 25 (శ్రీచక్ర) :**


రాష్ట్ర సమగ్ర అభివృద్ధి ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీతోనే సాధ్యమని మంత్రాలయం నియోజకవర్గ బీజేపీ ఇన్ చార్జ్ విష్ణువర్ధన్ రెడ్డి, బీజేపీ జిల్లా కార్యదర్శి నాయుడు స్పష్టం చేశారు. ఆదివారం పెద్దకడబూరులో ప్రజాపోరు యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఏపీలోని వైసీపీ ప్రభుత్వం తన స్టిక్కర్లు వేసుకొని ప్రచారం చేసుకొంటుందని విమర్శించారు. కేంద్రంలోని మోదీ సర్కార్ పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని తెలిపారు. అలాగే బీజేపీ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అమలు చేసే సంక్షేమ పథకాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మంత్రాలయం నియోజకవర్గం కో కన్వీనర్ చిరుతపల్లి చిన్న ఈరన్న, బీజేపీ మండల నాయకులు పురుషోత్తం గౌడ్, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్న నరసప్ప తదితరులు పాల్గొన్నారు.

## కవి గద్వాల సోమన్నకు ఘన సన్మానం

**పెద్దకడబూరు, ఫిబ్రవరి 25 (శ్రీచక్ర) :**



పెద్దకడబూరు మండల పరిధిలోని కంబదహాల్ పాఠశాలలో గణితోపాధ్యాయుడుగా పనిచేస్తున్న ప్రముఖ బాలసాహిత్యవేత్త, బాలబంధు గద్వాల సోమన్నను ఆలూరులోని గ్రంథాలయం నందు చీకటి – వెలుగులు శ్రీ సవ్వప్పగారి ఈరన్న పుస్తకావిష్కరణకు విశిష్ట అతిథిగా వెళ్లిన అర్ధ శతక పుస్తకాలు ముద్రించిన బాలసాహిత్యరత్న గద్వాల సోమన్నను పుస్తక రచయిత సవ్వప్పగారి ఈరన్న, గ్రంథ స్వీకర్త విశ్రాంత మండలాధికారి హెచ్. రామలింగమ్మ , విశ్రాంత ఎంఆర్ఓ షేక్షావలి విశేష తెలుగు సాహిత్య కృషికి శాలువా కప్పి పూలమాలలతో సత్కరించారు. అనంతరం కవి సోమన్న మాట్లాడుతూ "మాతృభాష తెలుగు పరిరక్షణ అందరి బాధ్యత " అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి నీరుగంటి వెంకటేశ్వర్లు, పద్య కవి ఈశ్వరప్ప, కళాకారుడు రంగన్న, నల్లారెడ్డి, భాస్కర్ గౌడ్, వీరాస్వామి, రామ్మూర్తి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## కారు సర్వీసుకు వెళ్ళింది.. మళ్ళీ తిరిగొస్తుంది : కేటీఆర్

**అచ్చంపేట, ఫిబ్రవరి, 25 (శ్రీచక్ర) :**

కాంగ్రెస్ పార్టీ పథకాలు ఎగ్గొట్టే కార్యక్రమాలు మొదలు పెట్టిందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. ఆదివారం అచ్చంపేటలో జరిగిన నాగర్‌కర్నూల్ ఎంపీ నియోజకవర్గ సన్నాహక భేటీలో ఆయన మాట్లాడారు. "కేసీఆర్, తెలంగాణపై ప్రేమ ఉన్నవారు గ్రామాల్లో లక్షలాది మంది ఉన్నారు. పదవులు రాలేదని నాయకులకు ఉండొచ్చు కానీ, కార్యకర్తలకు లేదు. వారిని నాయకులు ఏడాదిపాటు కాపాడుకోవాలి. మిగతా నాలుగేళ్లు కార్యకర్తలే నాయకులను కాపాడుతారు. పాలమూరు పథకానికి జాతీయ హోదా ఇస్తామని మోదీ నమ్మబలికారు. పదేళ్లయినా జాతీయ హోదా ఇవ్వలేదు. కర్ణాటకలో అప్పర్‌భద్ర ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇచ్చారు. కృష్ణానదిపై ప్రాజెక్టులను కాంగ్రెస్ కేఆర్ఎంబీకి అప్పగించింది. ప్రాజెక్టులను దిల్లీ చేతిలో పెట్టారు. వేసవికాలం రాకముందే మంచినీళ్ల సమస్య మొదలైంది. ఎక్కడ కోల్పోతే తిరిగి అక్కడే సాధించుకోవాలి. అచ్చంపేటలో పూర్వ వైభవం సాధించుకోవాలి. కేసీఆర్ నాయకత్వంలో 14 ఏళ్లు ఉద్యమం చేశాం. అనంతరం పదేళ్లు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. 24 ఏళ్లు వంద కిలోమీటర్ల వేగంతో కారు జోరుగా వెళ్లింది. ఇప్పుడు కారు సర్వీసుకు మాత్రమే వెళ్లింది.. మళ్లీ తిరిగొస్తుంది. బాలరాజుకు భారాస పూర్తి అండగా ఉంది" అని కేటీఆర్ తెలిపారు.

## కర్నూలు సర్వజన ప్రభుత్వ ఆస్పత్రిలో నిర్మించనున్న 50 బెడెడ్ క్రిటికల్ కేర్ బ్లాక్ కు శంకుస్థాపన చేసిన ప్రధానమంత్రి

**కర్నూలు, ఫిబ్రవరి, 25 (శ్రీచక్ర) :**



కర్నూలు సర్వజన ప్రభుత్వ ఆస్పత్రిలో నిర్మించనున్న 50 బెడెడ్ క్రిటికల్ కేర్ బ్లాక్ కు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శంకుస్థాపన చేశారు. ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్ లో భాగంగా దేశంలోని పలు ఎయిమ్స్ వైద్య కళాశాలను జాతికి అంకితం చేయడంతో పాటు వివిధ ప్రభుత్వ ఆసుపత్రుల్లో శంకుస్థాపనల్లో భాగంగా కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో రూ.23.75 కోట్లతో నిర్మించనున్న 50 బెడెడ్ క్రిటికల్ కేర్ బ్లాక్ ను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆదివారం గుజరాత్ రాష్ట్రం రాజ్ కోట్ నుండి వర్చువల్ విధానం ద్వారా శంకుస్థాపన చేశారు. స్థానిక కర్నూలు వైద్య కళాశాలలోని న్యూ లెక్చరర్ గ్యాలరీలో ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యక్ష ప్రసారాన్ని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, పాణ్యం శాసనసభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి పాల్గొని వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్ లో భాగంగా కర్నూలు సర్వజన ప్రభుత్వ వైద్యశాల ఆవరణంలో రూ.23.75 కోట్లతో నిర్మించనున్న 50 బెడెడ్ క్రిటికల్ కేర్ బ్లాక్ ను గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్ విధానం ద్వారా శంకుస్థాపన చేశారన్నారు. ఈ క్రిటికల్ కేర్ బ్లాక్ ద్వారా తీవ్రమైన అనారోగ్య సమస్యలతో వచ్చేవారికి తక్షణ ఆరోగ్య సేవలు అందజేయడానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ క్రిటికల్ కేర్ బ్లాక్ ద్వారా రోగి వచ్చినప్పటి నుండి వారికి సంబంధించిన వైద్య పరీక్షలు అందజేయడానికి వివిధ రకాల మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పాణ్యం శాసనసభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్య, వైద్యానికి పెద్దపీట వేశాయని, ప్రస్తుతం మన ప్రభుత్వ సర్వజన వైద్యశాల రాయలసీమలోనే మెరుగైన వైద్య చికిత్సలు అందించడంలో ముందంజలో ఉందన్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ వెంకటరంగారెడ్డి మాట్లాడుతూ గతంలో కరోనా సమయంలో అత్యవసర వార్డులు తక్కువగా ఉన్నందున రోగులు ఇబ్బందిపడిన విషయాన్ని దృష్టిలో ఉంచుకొని మెరుగైన వైద్య సదుపాయం అందజేయడానికి గాను క్రిటికల్ కేర్ బ్లాక్ ఏర్పాటు కొరకు ఈరోజు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. దీని ద్వారా రోగులకు పూర్తి స్థాయిలో సేవలు అందజేయడం జరుగుతుందన్నారు. అనంతరం క్రిటికల్ కేర్ బ్లాక్ కు సంబంధించి పైలాన్ ను జిల్లా కలెక్టర్, పాణ్యం శాసనసభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి, వైద్యాధికారులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో డిఎంహెచ్ఓ రామగిడ్డయ్య, ఆసుపత్రి సూపరింటెండెంట్ వెంకటరంగారెడ్డి, ఏపీఎంఎస్ఐడిసి ఎస్ఈ రమేష్ రెడ్డి, ఈఈ శివకుమార్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమమే నా బాధ్యత.. కర్నూలు టిడిపి ఇంచార్జి టి.జి భరత్


### తెలుగుదేశం పార్టీలో చేరిన ఇల్లూరు నగర్, గరీబ్‌నగర్ వాసులు



**కర్నూలు, ఫిబ్రవరి 25(శ్రీచక్ర):**

కర్నూల్ నగర వాసుల సంక్షేమం తన బాధ్యతగా తీసుకుంటానని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. ఆదివారం నగరంలోని మౌర్య ఇన్‌లో 43వ వార్డు ఇల్లూరు నగర్ కు చెందిన సురేష్‌తో పాటు 30 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. అనంతరం టిడిపి యువ నాయకుడు ఇమ్రాన్ ఆధ్వర్యంలో గడ్డ ప్రాంతానికి చెందిన మహమ్మద్‌తో పాటు యువకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా టి.జి భరత్ అందరికీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో తెలుగుదేశం పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో టిడిపికి ప్రజలంతా ఓటు వేసే విధంగా పార్టీలో చేరిన వారందరూ కృషి చేయాలని సూచించారు. ఈ ఐదేళ్లలో ప్రజలపై ఎంతో భారం పడిందన్నారు. నిత్యవసర సరుకుల ధరలు, ఖర్చులు పెరిగిపోయి పేద ప్రజలంతా చితికిపోయారని చెప్పారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే ప్రభుత్వానికి ఆదాయం పెంచడంతో పాటు ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి అందిస్తారని హామీ ఇచ్చారు. ఇక కర్నూల్లో కులం, మతం చూడకుండా తనను వచ్చే ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. ప్రజలకు మేలు జరగాలంటే మంచి నాయకుడినైన తనకు మద్దతివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు రాజశేఖర్ రెడ్డి, ఏసు, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ఓం నమఃశ్శివాయ మంత్ర జపదీక్ష



**పెద్దకడబూరు, ఫిబ్రవరి 25 (శ్రీచక్ర) :**

పెద్దకడబూరు గ్రామంలో వెలసిన శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయము నందు శివ పంచాక్షరి మంత్రాన్ని 1,16,640 సార్లు శివ నామమును ఏకధాటిగా సోమవారం ఉదయం 6.25 నిమిషాల నుండి రాత్రి 7.45 నిమిషాల వరకు జపిస్తున్నట్లు గురుస్వాములు సాలె నాగరాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కనుక ఈ నా యొక్క దీక్షకు ఏ ఆటంకాలు జరగకుండా దిగ్విజయముగా, పరిపూర్ణముగా ముగించాలని, నా మీద శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వాములవారి ఆశీస్సులు మరియు గురుస్వాములు, శివస్వాములు, గ్రామ పెద్దలు ఆశీర్వదించాలని గురుస్వాములు నాగరాజు మనస్ఫూర్తిగా కోరారు. ఈ దీక్షను 4వ సంవత్సరం కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

# వైసీపీని ఇంటికి సాగనంపడానికి నేను సిద్ధం మీరు సిద్ధమేనా....?

- బత్తుల సత్యనారాయణ, తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి

**పామూరు, ఫిబ్రవరి 25 (శ్రీచక్ర) :**

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు అన్ని వ్యవస్థలు అస్తవ్యస్తంగా మారి రాష్ట్ర భవిష్యత్తును అంధకారంలోకి నెట్టారని పామూరు మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి బత్తుల సత్యనారాయణ అన్నారు. ఆదివారం స్థానిక పువ్వాడి కన్వెన్షన్ హాల్ నందు కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ దర్శి రాము వైసీపీని వీడి టిడిపి తీర్థం పుచ్చుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిని కోరే ప్రతి ఒక్కరు టిడిపికి అండగా నిలవాలని అన్నారు. వైసీపీని ఇంటికి సాగనంపడానికి నేను సిద్ధం మీరు సిద్ధమేనా అని అన్నారు. కనిగిరి నియోజకవర్గం లోని ఆరు మండలాల్లో పామూరు మండలం ప్రత్యేకమైనదని, ఇక్కడ రాజకీయ ప్రాబల్యం కూడా ఎక్కువ అని, పామూరు మండలం నుంచి సుమారు పదివేల ఓట్ల మెజారిటీ రావడం ఖాయమని అన్నారు. ఇప్పటికే వైసిపి 50% ఖాళీ అయిందని, వచ్చేవారం మిగతా 50 శాతం కూడా ఖాళీ అవుతుందని ఆయన జోస్యం చెప్పారు. ఈ



కార్యక్రమంలో పామూరు మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# చంద్రబాబు నాయుడు ఆశయాలు మెచ్చి టీడీపీలోకి చేరాం

- మాజీ కౌన్సిలర్ గంజికుంట రామాంజనేయులు దంపతులు



**ప్రొద్దుటూరు,ఫిబ్రవరి 25 (శ్రీచక్ర):**

చంద్రబాబు నాయుడు ఆశయాలను మెచ్చి టీడీపీ ప్రభుత్వంలోకి చేరామని గంజికుంట రామాంజనేయులు తెలిపారు. శనివారం 19వ వార్డు వైసిపి కౌన్సిలర్ షేక్ మునీర్ టిడిపిలో చేరగా, ఆదివారం మధ్యాహ్నం ప్రొద్దుటూరు మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు గంజికుంట ఆంజనేయులు ఆయన సతీమణి గంజికుంట కృష్ణవేణి రాష్ట్ర టిడిపి నాయకులు సీఎం సురేష్ నాయుడు ఆధ్వర్యంలో దాదాపు 100 కుటుంబాలు టిడిపిలో చేరారు. 2005వ సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ నుండి గంజికుంట ఆంజనేయులు కౌన్సిలర్ గా గెలుపొందగా, 2014 మునిసిపల్ ఎన్నికలలో ఆయన సతీమణి గంజికుంట కృష్ణవేణి వైసిపి నుండి కౌన్సిలర్ గా గెలుపొందారు. బీసీ సామాజిక వర్గం నుండి ఇక్కడి వార్డులలో అంజి ఆయన కుటుంబానికి మంచి పట్టు ఉండటం వలన ఇది టిడిపికి కలిసి వచ్చే అవకాశం అని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మల్లెల లింగారెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ముక్తియార్, మాజీ పట్టణ అధ్యక్షులు పీవీ సుధాకర్ రెడ్డి, తెలుగు యువత అధ్యక్షుడు నల్లపోతుల నాగరాజు, 19వ వార్డు కౌన్సిలర్ మునీర్, చిన్నశెట్టి పల్లె ప్రభాకర్ రెడ్డి, పలువురు టిడిపి నాయకులు, వార్డులోని మాజీ కౌన్సిలర్ అంజి అనుచరులు, వార్డులోని ప్రజలు పెద్దయెత్తున పాల్గొన్నారు.

# రాష్ట్రంలో జగన్ చేసే అభివృద్ధిని చూసి వైసిపిలోకి చేరిక



**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 25(శ్రీచక్ర) :**

రాష్ట్రంలో జగన్ చేసే అభివృద్ధి జరగాలంటే ఒక వైఎస్ జగన్ మోహన్ రెడ్డికే సాధ్యమని వైకాపా లో చేరిన నాయకులు పేర్కొన్నారు. ఆదివారం ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలోని 14 వ వార్డు శ్రీనివాసనగర్ లో తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి ముఖ్య అనుచరుడైనటువంటి ఓతూరి అహ్మద్ బాషా, ఓతూరి మస్తాన్, ఓతూరి కరిముల్లా సాదక్ వలి వారితోపాటు దాదాపు 250 కుటుంబాలు మన ప్రొద్దుటూరు శాసనసభ్యులు రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆదేశానుసారం ప్రొద్దుటూరు మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు రెడ్డి, ఆయిల్ మిల్ ఖాజా వైఎస్ఆర్సిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి వార్డ్ కౌన్సిలర్ జిలాన్ ఆధ్వర్యంలో టిడిపి నుంచి వైసీపీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షుడు కామిశెట్టి బాబు, కౌన్సిలర్ వరికూటి ఓబుల్ రెడ్డి, పోలీస్ కంప్లైంట్ అథారిటీ బోర్డు మెంబర్ కాకర్ల నాగ శేషారెడ్డి మరి కొందరు వైఎస్ఆర్ సిపి నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# బ్యాటింగ్ మొదలుపెట్టాము


- ప్రతి బాల్ సిక్స్ కొడతాము
- ఉగ్ర నరసింహుడి ఉగ్రరూపం వైసీపీ నాయకులకు చూపుతాము
- దర్శి రాము టిడిపిలో చేరికను స్వాగతిస్తున్నాము
- దర్శి బ్రదర్స్ రాకతో పట్టణం పసుపుమయం కానుంది
- బొల్లా నరసింహారావు, లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ



**పామూరు, ఫిబ్రవరి 25 (శ్రీచక్ర) :**

కనిగిరి నియోజకవర్గంలో డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి బ్యాటింగ్ మొదలు పెట్టాడని ప్రతి బాల్ సిక్స్ కొట్టి ఉగ్ర నరసింహుడి ఉగ్రరూపాన్ని వైసిపి శ్రేణులకు చూపుతామని లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ, టిడిపి యువ నాయకులు బొల్లా నరసింహారావు అన్నారు. స్థానిక పువ్వాడి కన్వెన్షన్ హాల్ నందు పువ్వాడి వెంకటేశ్వర్లు అధ్యక్షతన కనిగిరి టిడిపి అభ్యర్థి డాక్టర్ ముక్కు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ దర్శి రాము వైసిపి నీ వీడి టిడిపిలో చేరడం జరిగింది. దర్శి రాము కు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఉగ్ర. ఈ సందర్భంగా బొల్లా మాట్లాడుతూ పామూరు మాజీ సర్పంచ్ అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గా నిలిచిన దర్శి వెంకట మనోహర్ ప్రసాద్, కనిగిరి మాజీ వైస్ ఎం సి చైర్మన్ దర్శి రాముల రాకతో పామూరు ఆర్యవైశ్యుల్లో 80% పైగా టిడిపిలో చేరినట్లేనని ఆయన అన్నారు. గడచిన ఐదు సంవత్సరాల కాలంలో వైసీపీ పరిపాలనను చూసిన పట్టణ ప్రజలు ఒకరి వెంట ఒకరు టిడిపిలోకి రావడం శుభ పరిణామంగా భావిస్తున్నట్లు ఆయన అన్నారు. రానున్న ఎన్నికల్లో పామూరు పట్టణం మరియు మండలంలో టిడిపి వన్ సైడ్ గా ఓట్లు సాధిస్తుందటలో ఎటువంటి సందేహం లేదు అన్నారు. పట్టణ అధ్యక్షులు షేక్ ఖాజా రంతుల్లా మాట్లాడుతూ పామూరు మండలంలో వైసీపీకి ఏజెంట్లు కూడా దొరికే పరిస్థితి లేదని అన్నారు.

**రాము రాక బైకుల మోత..**



దర్శి రాము వైసీపీని వీడి టిడిపి లో చేరుతున్న సందర్భంగా నిర్వహించిన బైక్ ర్యాలీ ఆర్టీసీ బస్టాండ్ నుంచి ప్రారంభమై బాణా సంచాల మోతలతో బైకుల హారన్ల మోతతో పామూరు పట్టణం పసుపు మయంగా మారి భారీ ర్యాలీ పువ్వాడి కన్వెన్షన్ హాల్ వరకు చేరింది. ఈ సందర్భంగా ఉగ్ర మాట్లాడుతూ ఇప్పటినుంచి ఎన్నికల వరకు ప్రతి నిమిషము ఎంతో విలువైనదని, అలాగే ప్రతి ఓటు కూడా అంతే విలువైనదని ఎవరు మర్చిపోవద్దని ఆయన అన్నారు. ఎవరు అశ్రద్ధ చేయవద్దని, విభేదాలకు తావు లేకుండా అనుక్షణం సైకిల్ విజయానికి పోరాటం చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తడికమళ్ల సుబ్బారావు, కొంజేటి సుభాషిని, పందిటి హరీష్, మెంటా నరసింహారావు, పెసల నరసింహారావు, సిద్ధవటం తిరుపతయ్య, బత్తుల సత్యనారాయణ, ఉప్పలపాటి హరిబాబు,ఇర్రి కోటిరెడ్డి, షేక్ గౌస్ బాషా, మద్దిశెట్టి రమాదేవి, పలువురు మండల నాయకులు ప్రముఖులు పాల్గొన్నారు.

# మాకు టికెట్ వస్తే 30 వేల ఓట్ల మెజారిటీతో గెలిచి జగన్‌కు కానుకగా ఇస్తాం - సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రా రెడ్డి



**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 25,(శ్రీచక్ర) :**

మాకు టికెట్ ఇస్తే 30 వేల మెజారిటీతో గెలిచి జగన్ కు కానుకగా ఇస్తామని జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు, కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక 8వ వార్డులో ఆయన 13వ వార్డు కౌన్సిలర్ ఇర్ఫాన్ బాష, కొత్తపల్లె వార్డు మెంబర్ కొనిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ జేష్టాది బాస్కర్ లతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రజలను పలకరించి రానున్న ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని పిలుపునిచ్చారు. వైఎస్ఆర్, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అజెండానే తమ జెండా అని స్పష్టం చేశారు. తమ ప్రచారంలో వసున్న ప్రజాదరణ, ప్రొద్దుటూరు లో స్థానిక పరిస్థితులు గమనించి సీఎం జగన్ ప్రజాదరణ, విశ్వాసం కలిగిన వ్యక్తులకే టికెట్ కేటాయిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుత ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి కి టికెట్ కేటాయిస్తే ఓటమి తప్పదని, తమలో కానీ, వైఎస్ కుటుంబం నుండి ఒకరికి గాని, మరో ఆశావాహునికి కానీ టికెట్ కేటాయిస్తే ప్రొద్దుటూరు సీట్ నిలుస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రానున్న ఎన్నికల్లో 100% వైసీపీ జెండాను ఎగరవేస్తాం



- ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 25, (శ్రీచక్ర):**

రానున్న ఎన్నికల్లో 100% వైసీపీ జెండాను ఎగరవేస్తామని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. ఆదివారం 10వరోజు 9వ వార్డులో జరుగుతున్న ఎన్నికల ప్రచారం నాలుగున్నర గంటలకే ఎన్నికల ప్రచారం ప్రారంభమైంది. 14 కోట్ల 25 లక్షల 78,516 రూపాయలు ఇప్పటివరకు 9 వ వార్డు ప్రజలకు లబ్ధి అందిందని, రానున్న ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని ఎమ్మెల్యే రాచమల్లు ప్రజలను కోరారు. స్థానిక నాయకత్వ పటిమ, జగన్ పాలన చూసి ప్రజలు తమను ఆచరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ కౌన్సిలర్ జిలానీ బాష, పట్టణాధ్యక్షులు కామిశెట్టి బాబు, వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, ఆర్సీపిఏ మెంబర్ కాకర్ల నాగశేషారెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలలో పాల్గొన్న దారపునేని



**కనిగిరి, ఫిబ్రవరి 25 (శ్రీచక్ర) :**

మండల కేంద్రమైన వరికుంటపాడు లో పెండ్యాల సూర్యనారాయణ అమ్మాజీ దాంపతుల దాతృత్వంతో నిర్మించినటువంటి శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దారపునేని చంద్రశేఖర్ ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సత్యనారాయణ శాస్త్రి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయగిరి కనిగిరి నియోజకవర్గం ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని వర్షాలు బాగా పడి నియోజకవర్గాల ప్రజలు పాడి పంటలతో హాయిగా ఉండాలని ఆ దేవదేవుడు శ్రీ వెంకటేశ్వర స్వామిని ప్రార్థించానన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు కదిరి వెంకట కాంతారావు బొడ్డు వెంకటేశ్వర్ రెడ్డి పూలమాల, శాలువా, వెంకటేశ్వర స్వామి చిత్రపటంతో ఘనంగా సన్మానించారు.

# సముద్ర స్నానాల్లో జాగ్రత్తలు పాటించాలి

- చీరాల రూరల్ ఎస్సై ఎం.వి శివకుమార్



**చీరాల, ఫిబ్రవరి 25 (శ్రీచక్ర) :**

ఓడరేవు రామపురం సముద్ర తీరాలకు వచ్చిన ఆ పర్యాటకులు జాగ్రత్తలతో స్నానాలు ఆచరించాలని సముద్ర స్నానాలు చేసేటప్పుడు జాగ్రత్తలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చు అని ఈపురుపాలెం ఎస్సై ఎం వి శివకుమార్ పర్యాటకులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఆదివారం కావడంతో పెద్ద యెత్తున సముద్ర స్నానాలకు వచ్చిన యాత్రికులకు జాగ్రత్తలు తెలిపారు. రెండు అలలు దాటి లోపలికి వెళ్ళి స్నానాలు చేయడం ప్రమాదకరం అన్నారు. తగిన జాగ్రత్తలు పాటిస్తే సముద్ర స్నానం ఆహ్లాదకరంగా ఉంటుందన్నారు. చిన్న పిల్లలను, వృద్ధులను ఒంటరిగా వదలరాదని సూచించారు. అప్రమత్తంగా ఉంటూ ఏదైనా ఇబ్బంది ఎదురైతే పోలీసుల సహాయం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, మెరైన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# దర్శి రాము నా మజాకానా...?

- భారీ బైక్ ర్యాలీతో దద్దరిల్లిన పామూరు పట్టణం
- ఆర్టీసీ బస్టాండ్ నుండి నెల్లూరు రోడ్డు వరకు పసుపు మయం ఐన పట్టణం



**పామూరు, ఫిబ్రవరి 25 (శ్రీచక్ర) :**

కనిగిరి మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ ,వైసీపీ ఆర్య వైశ్య నాయకులు దర్శి రాము ఆదివారం కనిగిరి నియోజకవర్గం తెలుగుదేశం అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ముందుగా ఆర్టీసీ బస్టాండ్ వద్ద మంచి సుమారు 100 బైకులతో వందల మంది టిడిపి కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు. పువ్వాడి కన్వెన్షన్ హాల్ వరకు ఈ భారీ ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ డివి మనోహర్ మాట్లాడుతూ సమర్థవంతమైన నాయకత్వం డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డిలో చూసామని, అదే నమ్మకంతో పట్టణంలోని ప్రతి ఆర్యవైశ్యుడు టిడిపిలో చేరడానికి సుముఖంగా ఉన్నారని ఆయన అన్నారు. వైశ్యులే కాకుండా పట్టణంలోని వివిధ సామాజిక వర్గాల నాయకులు ,కార్యకర్తలు టిడిపిలో చేరడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం ప్రభంజనం సృష్టించబోతుందని, ఆ ప్రభంజనానికి మన వంతు సహకారం ఉండాలని ఆయన సూచించారు. కనిగిరి నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మన్నం రమణయ్య, పువ్వాడ వెంకటేశ్వర్లు బెంగళూరు, పబ్బతి వెంకటసుబ్బయ్య, ఉప్పలపాటి హరిబాబు, దర్శి రాజేష్, కొంజేటి సుభాషిని, మెంటా నరసింహారావు, పాలపర్తి రమణయ్య గోపాలపురం, షేక్ కాజా రహమతుల్లా, గుర్రం ప్రసాదు పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు జనసేన నాయకులు పాల్గొన్నారు

# గూట్లపాడు గ్రామంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

**భీమవరం, ఫిబ్రవరి 25 (శ్రీచక్ర) :**



మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ, భీమవరం మండల శాఖ ఆధ్వర్యంలో భీమవరం రూరల్ మండలం గూట్లపాడు గ్రామంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం ఆదివారం నిర్వహించడం జరిగింది. సంస్థ అధ్యక్షులు బుద్ధరాజు వెంకటపతి రాజు మాట్లాడుతూ ఈ శిబిరంలో కంటి పరీక్షలు, ఉచితంగా మందులు పంపిణీ, ఉచితంగా కంటి ఆపరేషన్లు పరమహంస యోగానంద నేత్రాలయ వేమగిరి, రాజమండ్రి వారి సహకారంతో నిర్వహించడం జరిగిందని, గూట్లపాడు గ్రామస్తులు ఈ శిబిరానికి సంపూర్ణ సహకారం అందించారని తెలిపారు. సంస్థ డైరెక్టర్ ఇందుకూరి ప్రసాదరాజు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ అల్లు శ్రీనివాస్ లు మాట్లాడుతూ ఈ శిబిరంలో 120 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించగా, 20 మందికి కళ్ళజోళ్ళు అందించామని, పదిమందికి ఆపరేషన్లు పరమహంస యోగానంద నేత్రాలయ వేమగిరి, రాజమండ్రిలో చేయిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి కారుమూరి నరసింహమూర్తి (చిన్నబాబు) ,గ్రామ సర్పంచ్ శ్రీమతి ఒడుగు మంగ ముత్యాలరాజు, కొప్పర్తి వీర వెంకట సత్యనారాయణ, ఉప సర్పంచ్ కొప్పినీడి ఆదినారాయణ (రత్తయ్య), తిరుమని నాగరాజు, మానవతా సంస్థ సభ్యులు వడ్డీ వెంకటేశ్వరరావు, %ఖ.ఎ.ఎ%. సత్యనారాయణ, %ు%. మురళీకృష్ణ, %ణ%. సత్యనారాయణ, చీడే వెంకటేశ్వరావు, చె లంకూరి శివ హనుమాన్ ప్రసాద్, చలంకూరి సత్తిబాబు, జవ్వాది గణేష్ లు పాల్గొన్నారు.

# దారపునేనిని సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలలో పాల్గొన్న దారపునేని

**ఉదయగిరి/వరికుంటపాడు, ఫిబ్రవరి 25 (శ్రీచక్ర) :**

వరికుంటపాడు మండల కేంద్రంలో పెండ్యాల సూర్యనారాయణ అమ్మాజీ దంపతులు దాతృత్వంతో నిర్మించినటువంటి శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం నాడు కనిగిరి మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దారపునేని చంద్రశేఖర్ ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సత్యనారాయణ శాస్త్రి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయగిరి కనిగిరి నియోజకవర్గం ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని వర్షాలు బాగా పడి నియోజకవర్గాల ప్రజలు పాడి పంటలతో హాయిగా ఉండాలని ఆ దేవదేవుడు శ్రీ వెంకటేశ్వర స్వామిని ప్రార్థించానన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు



కదిరి వెంకట కాంతారావు ,బొడ్డు వెంకటేశ్వర్ రెడ్డి పూలమాల, శాలువా, వెంకటేశ్వర స్వామి చిత్రపటంతో ఘనంగా సత్కరించారు.

# కాకర్ల సురేష్ ప్రస్థానం

**ఉదయగిరి, ఫిబ్రవరి 25 (శ్రీచక్ర) :**



ఉదయగిరి నియోజకవర్గం లోని వరికుంటపాడు మండలంలో గల యర్రంరెడ్డిపల్లి గ్రామంలో కాకర్ల వెంకట సుబ్బానాయుడు- ప్రమీల (సిద్ధన కొండూరు గ్రామం) దంపతులకు కాకర్ల సురేష్ ప్రథమ సంతానంగా జన్మించారు. వీరి దంపతులకు రెండో సంతానంగా కాకర్ల సునీల్ జన్మించారు.కాకర్ల సురేష్ తండ్రి కాకర్ల వెంకట సుబ్బనాయుడు విలేజ్ డెవలప్మెంట్ ఆఫీసర్ గా నియోజకవర్గం లోను, జిల్లా వ్యాప్తంగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి పదవి విరమణ చేశారు. కాకర్ల వెంకట సుబ్బానాయుడు వృత్తిరీత్యా జిల్లాలోని పలు ప్రాంతాలలో ఉద్యోగం చేయడం వలన కాకర్ల సురేష్ విద్యాభ్యాసం జిల్లాలోనీ బుచ్చిరెడ్డిపాలెం గ్రామంలోనీ హైస్కూల్ ,గవర్నమెంట్ కాలేజీల్లో పూర్తి చేశారు. అనంతరం ఆయన విజయవాడలోని సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజీలో ఇంజనీరింగ్‌లో ఉత్తీర్ణత సాధించారు. విద్యాభ్యాసం పూర్తయిన అనంతరం ఎంతో కష్టపడి అవకాశాలను అందిపుచ్చుకొని హైదరాబాదులో ఉద్యోగం చేశారు. అనంతరం అమెరికాలో సాఫ్ట్ వేర్ జాబ్ చేశారు. అలాగే నార్త్ కరోలినా రాష్ట్రంలో తెలుగు సంఘము అధ్యక్షుడిగా పని చేశారు. అతికొద్ది కాలంలోనే అమెరికాలో తెలుగువారి కోసం ఏర్పాటు చేసిన లో టీం స్క్వేర్ డిపార్ట్మెంట్ కు చైర్మన్ గా సేవలు అందించి సుమారు 1000 తెలుగు కుటుంబాలకు సహాయం అందించారు. ఇలా ఆయన ఎక్కడ పని చేస్తున్న అక్కడ ఉన్న తెలుగు ప్రజలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలలో పాలుపంచుకొని అమెరికాలోని తెలుగు ప్రజల మన్ననలను చోరగొన్నారు. అంతేకాకుండా ఆయన ఆర్థికంగా స్థిరపడటంతో కుటుంబ సహకారంతో తన తమ్ముడు కాకర్ల సునీల్ తో కలసి తను పుట్టినటువంటి మాతృభూమికి సేవ చేసి రుణం తీర్చుకున్నటకు ఉదయగిరి నియోజకవర్గం లోని వింజమూరు మండల కేంద్రములో గల బొమ్మరాజుచెరువు ఎదురుగా కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ను ఏర్పాటు చేశారు. సుమారు ఏడాదిన్నర నుండి నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అంచలంచెలుగా నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రజలకు సేవలు అందిస్తున్నారు. ఆయన సోదరుడు కాకర్ల సునీల్ కుటుంబ వ్యాపారాలను నిర్వహిస్తున్నారు. అలాగే నియోజకవర్గంలోని యువతీ యువకుల్లో ఉన్నటువంటి క్రీడా స్ఫూర్తిని వెలుగుతీస్తూ వివిధ క్రీడల్లో టోర్నమెంట్లు ఏర్పాటు చేస్తున్నారు. అలాగే పేద బడుగు బలహీన వర్గాల అవ్వ తాతలకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించి వారికి కంటి ఆపరేషన్లు కంటి అద్దాలు అందించడం జరుగుతుంది. ఇలా అనేక విధాలుగా అటు తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా నేనున్నానంటూ భరోసా ఇస్తూ అలాగే నియోజకవర్గ ప్రజలకు కూడా తాను ఉన్నాను అని భరోసా కల్పిస్తున్నారు. కాకర్ల ట్రస్ట్ ఏర్పాటు చేసి అనాదికాలంలోనే నియోజకవర్గ ప్రజల్లో తనదైన ముద్ర వేసుకొని జిల్లా తెలుగుదేశం పార్టీలోనూ రాష్ట్ర తెలుగుదేశం పార్టీలోనూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకొని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, యువ నాయకుడు నారా లోకేష్ దృష్టికి తన సేవా కార్యక్రమాలు అలాగే నియోజకవర్గంలో ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశం అభ్యర్థిగా కాకర్ల సురేష్ ను తొలి జాబితాలోనే ప్రకటించారు. ఇలా ఆయన ప్రస్థానం అంచలంచెలుగా ఎదుగుతూ నియోజకవర్గ ప్రజలకు రాజకీయంగా సామాజికంగా సేవలందిస్తున్నారు.

# గొరగనమూడి గ్రామంలో బిజెపి ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం

**భీమవరం, ఫిబ్రవరి 25 (శ్రీచక్ర) :**







భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందరేశ్వరి సూచనతో ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గుడిసె దేవానంద్ ఆదేశాలతో ఆదివారం భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా పశ్చిమగోదావరి జిల్లా ఉండి అసెంబ్లీ పాలకోడేరు మండలం గొరగనమూడి గ్రామం ఎస్సీ కాలనీలో ఎస్సి మోర్చా జిల్లా అధ్యక్షులు ఇంజేటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించినట్లు ఆ పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి పాకర్ల హరిప్రసాద్ బూత్ కమిటీ సభ్యులు గడ్డం శాంతారావు ఇంజేటి జీవామణి, గడ్డం సత్యవతి గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి ఆయుష్మాన్ భవ కార్డులు చేయించి అందజేయడం జరిగినది ప్రతి గడపకు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎస్సీలకు చేస్తున్న అన్యాయాలను తెలియజేస్తూ కరపత్రం అందజేయడం జరిగినది.

# జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-2 ప్రీలిమినరీ పరీక్షలు

- 84.80 శాతం హాజరు
- జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి వెల్లడి



**భీమవరం, ఫిబ్రవరి 25 (శ్రీచక్ర) :**

జిల్లాలో ఆదివారం నిర్వహించిన ఏపిపిఎస్సీ గ్రూప్ -2 ప్రీలిమినరీ పరీక్షలు విజయవంతంగా ముగిశాయని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి తెలిపారు. జిల్లాలో 37 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, వాటిలో 14,546 మందికి అభ్యర్థులు పరీక్షలకు హాజరు కావలసి ఉండగా 12,336 హాజరయ్యారని, 2,210 హాజరు కాలేదని, హాజరు శాతం 84:80 గా నమోదు అయ్యిందని ఆయన వివరించారు. గ్రూప్ -2 పరీక్షల పర్యవేక్షణకు జిల్లా కలెక్టరేట్ నందు కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేయడం జరిగిందని, పరీక్షలు పూర్తయ్యే వరకు ఎటువంటి ఆటంకం ఏర్పడకుండా కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి మానిటరింగ్ చేయడం ఫలితంగా పరీక్షల నిర్వహణను పగడ్బందీగా పూర్తి చేయగలిగామన్నారు. ఎక్కడ ఏ చిన్న పొరపాటు జరగకుండా పరీక్షలు విజయవంతంగా పూర్తి చేయడానికి కృషిచేసిన జిల్లా అధికారులకు, సిబ్బందికి జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. కమాండ్ కంట్రోల్ రూంను పర్యవేక్షించిన ఇన్చార్జి జిల్లా రెవిన్యూ అధికారి బి.శివ నారాయణ రెడ్డి ని, పరీక్షల నిర్వహణలో తోడ్పాటును అందించిన ఏపిపియస్సి సెక్షను అధికారి జె.జయంతి, ఏ యస్ వో ఏ.నాగ లక్ష్మి, జిల్లా కలెక్టరు కార్యాలయం పరిపాలనా అధికారి పిహెచ్ జిఆర్ పాపారావు, పర్యవేక్షకులు టియల్ యస్ యస్ ప్రసాదు, సిబ్బంది, తదితరులను జిల్లా జాయింట్ కలెక్టర్ ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.

# సింపోజియంలో పాల్గొంటే ఇంటర్వ్యూలలో విజయాలు సాధించవచ్చు!

**భీమవరం, ఫిబ్రవరి 25 (శ్రీచక్ర) :**






విద్యార్థి దశలో వివిధ ఇంజనీరింగ్ బాడీలలో ప్రాతినిధ్యం పొంది వాటీ నిర్వహణలో విద్యార్థులు పరిణతి చెదితే ఉన్నత చదువులతో పాటు మంచి అవకాశాలు అందిపిచ్చుకోగలరని ఎస్ ఆర్ కె ఆర్ పురవ విద్యార్థి ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ సివిల్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ డాక్టర్ ఏ ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. సివిల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో జరిగిన సూపర్ నోవా 2 కె 24 పేరిట జరిగిన జాతీయస్థాయి విద్యార్థి సింపోజిఎమ్ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమానికి సివిల్ ఇంజనీరింగ్ హెడ్ డాక్టర్ ఏ సి ఎస్ వి ప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ తాను ఇంజనీరింగ్ చదివిన రోజుల్లో వివిధ బాడీలలో పని చేయటం వలన విదేశాలకు వెళ్లి కూడా పరిశోధనలు చేసి తదనంతరం పరిశోధనాత్మక అంశాలపై విశ్లేషణ చేయడం వలన ఎంతో విజ్ఞానాన్ని అందుకోగలిగానని అందుకు సింపోజిఎంలు దోహదపడ్డాయని వివరించారు కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు మాట్లాడుతూ తమ కళాశాల సివిల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ రైల్వే ,ఓ ఎన్ జి సి, ఇతర ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ లకు సలహాలు సూచనలు అందిస్తుందన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణమరాజు మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులకు చక్కని వేదికలుగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు .కార్యక్రమంలో సీనియర్ ప్రొఫెసర్స్ డా. పి. ఏ.రామకృష్ణ0 రాజు,వి. రామరాజు, డా.ఎస్.లవకుమార ,అసిస్టెంట్ ప్రొఫెసర్ కృష్ణచైతన్య తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 26న రైతు, కార్మిక నిరసన ప్రదర్శన జయప్రదం చేయండి

- సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ ఆకుల హరే రామ్

**భీమవరం, ఫిబ్రవరి 25 (శ్రీచక్ర) :**

ఈనెల 26వ తేదీన సోమవారం రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ రంగంలో ప్రపంచ వాణిజ్య సంస్థ ప్రవేశపెట్టిన ప్రతిపాదనలను నిరసిస్తూ నిరసన ప్రదర్శనలు చేపట్టాలని సంయుక్త కిసాన్ మోర్చా పిలుపునిచ్చింది. ఈ మేరకు ఆదివారం స్థానిక సిఐటియు కార్యాలయంలో సంయుక్త కిసాన్ మోర్చా ,కార్మిక సంఘాల సమావేశం రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చింతకాయల బాబురావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ ఆకుల హరే రామ్ మాట్లాడుతూ ప్రపంచ వాణిజ్య సంస్థ దోహా నగరంలో సమావేశం జరుగుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో వాణిజ్య సంస్థ ప్రతిపాదనలను నిరసిస్తూ రైతులు నిరసన ప్రదర్శన చేపట్టాలని కోరారు. వాణిజ్య సంస్థ ప్రతిపాదనలు వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని విమర్శించారు. ఆహార భద్రత చట్టాన్ని నిర్వీర్యం చేయాలని ఈ ప్రతిపాదనలు సూచిస్తున్నాయని దుయ్యబట్టారు. రైతు కొనుగోలు కేంద్రాలను రద్దు చేయాలని, వ్యవసాయ ఉత్పత్తుల కనీసం మద్దతు ధరలను రద్దు చేయాలని, వివిధ దేశాల ప్రభుత్వాలనీ డబ్ల్యూటీవో ఆదేశిస్తుందని అలాంటి ఆదేశాన్ని భారతదేశంలో లాంటి వ్యవసాయం మీద ఆధారపడినటువంటి దేశాలు తిరస్కరించాలని ఆకుల హరే రామ్ పిలుపునిచ్చారు. గత కొన్ని రోజులుగా హర్యానాలో జరుగుతున్న రైతు ఉద్యమాల్లో ఐదుగురు రైతులు తమ ప్రాణాలను కోల్పోయారని దీనికి కారణమైనటువంటి హర్యానా ప్రభుత్వంపై కేసు నమోదు చేయాలని విజ్ఞప్తి చేశారు. పంజాబ్ సరిహద్దుల్లో ఈ ఘాతానికి పాల్పడిన కేంద్ర బలగాలు, రాష్ట్ర బలగాలకు ఆదేశాలు జారీ చేసిన హర్యానా ముఖ్యమంత్రి పైన కేసులో నమోదు చేయాలని పంజా ప్రభుత్వానికి సూచించారు. రాష్ట్రంలో అధికార వైసీపీ ప్రతిపక్ష టీడీపీ రైతులపై కేంద్రం బిజెపి ప్రభుత్వం తీవ్రమైన దమన కాండను కొనసాగిస్తుంటే నోరు మెదపకపోవడం బాధాకరమన్నారు. ఎప్పటికైనా రైతులపై కేంద్రం ధమనకాండను ఖండించాలని అధికార వైసీపీకి ప్రతిపక్ష టీడీపీకి రైతు సంఘాల నాయకులు విజ్ఞప్తి చేశారు. లేదంటే రాబోయే ఎన్నికల్లో రైతు ఉద్యమం సెగతో నిరసన వ్యక్తం చేయని రాజకీయ పార్టీలకు రైతులు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. మోడీ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జుత్తిగ నరసింహ మూర్తి, సిఐటియు జిల్లా కార్యదర్శి బి వాసుదేవరావు, అగ్రగామి కిసాన్ సభ రాష్ట్ర నాయకులు దండు శ్రీనివాసరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కం శెట్టి సత్యనారాయణ, కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి శెట్టి ఆంజనేయులు, రైతు నాయకులు చిర్ల పుల్లారెడ్డి, చెల్లబోయిన వెంకటేశ్వర రావు, బాల%శీ% విజయ్ కుమార్, కిలారి తవిటి నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# భీమవరం నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలి

- రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పిలుపు



**భీమవరం, ఫిబ్రవరి 25 (శ్రీచక్ర) :**

యువత ఆలోచించాలని, సినిమా వ్యామోహం నుండి కుల అభిమానం నుండి బయటకు రావాలని, నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో టిడిపి జనసేన పార్టీలకు చెందిన సుమారు వందమంది యువకులు ఆదివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ సమక్షంలో వైసిపి పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో గెల్లు సంజీవరాజు, మల్లుల వెంకటేశ్వరరావు, దొడ్డిపట్ల హనుమంతరావు, చలప శ్రీను, రేవూరి వెంకటేశ్వరరావు, పేరిచర్ల బాలాజీ, కూనపురెడ్డి నాని, పట్నాల సతీష్, యోహాన్, ఈడ నాని, ఏలేటి నరేంద్ర, జడ్డు శ్రీను, షేక్ ఇస్మాయిల్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు తోట భోగయ్య, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కామన నాగేశ్వరరావు, రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి ఏఎస్ రాజు, వన్ టౌన్ జెసిఎస్ కన్వీనర్ నల్ల రాంబాబు, గాదిరాజు రామరాజు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద పిల్లలను ప్రతీఒక్కరూ ఆదుకోవాలి : డా. చప్పిడి



**రామచంద్రపురం, ఫిబ్రవరి 25 (శ్రీచక్ర) :**

ప్రతీఒక్కరూ నిరుపేదలైన చిన్నారులను ఆదుకోవాలని డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు కోరారు. ఈమేరకు ఆదివారం అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ స్వాతి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు అలై కిరణ్ కుమార్ అధ్యక్షతన జగన్నాథపురం నందుగల రెయిన్బో చిల్డ్రన్స్ హోమ్ నందు ఉప్పాడ కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం లో పనిచేస్తున్న రవిబాబు సోదరి నూకరత్నం పుట్టినరోజు సందర్భంగా హోంనందుగల చిన్నారుల మధ్య జన్మదిన వేడుకలను నిర్వహించుకుని చిన్నారులకు అన్నదానం చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ అలై డాక్టర్. చప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో గల పేద పిల్లలను ఆదుకోవాలని కష్టాల్లో ఉన్న పిల్లలకు సహాయం చేస్తూ వారి చదువుకు ఎంతోకొంత ఉపయోగపడుతూ వారిని ప్రోత్సహించినప్పుడు భవిష్యత్తులో వారు ఉన్నతమైన శిఖరాలకు చేరుకుని సమాజానికి ఉపయోగపడతారని అన్నారు. కార్యక్రమంలో ముందుగా నూకరత్నం కేక్ కట్ చేసి చిన్నారులకు స్నాక్స్ కేకు పంపిణీ చేయడం జరిగింది అలాగే చిన్నారుల మధ్య జన్మదిన వేడుకలు నిర్వహించుకోవడం చాలా ఆనందాన్ని కలిగించిందని తెలియజేయడం జరిగింది. అలాగే స్వాతి హెల్పింగ్ హాండ్స్ చేస్తున్న సేవలు అభినందనీయమైనవని ముందు ముందు ఇంకా ఎన్నో కార్యక్రమాలు చేపట్టి సమాజానికి ఉపయోగపడాలని కోరడం జరిగింది. కార్యక్రమంలో జడ్ సి అలై దుర్గాసుభద్ర, మేము సైతం మీకోసం క్లబ్ ప్రెసిడెంట్ అలై గణేష్, సేవాశక్తి ప్రెసిడెంట్ అలై లక్ష్మీ నాగేంద్ర క్లబ్, కె. సుధాకర్, జి. శైలజ, ఎన్ మహేష్, బేబీ ఆరాధ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మోడరన్ ఫౌండేషన్ ద్వారా రుద్రయ్య చౌదరి గౌరవార్ధం వీల్ చైర్స్ వితరణ

- సీనియర్ సిటిజన్స్ ఎన్నికల్లో ఓటు వేసేందుకు ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్‌లకు అందజేత



**రామచంద్రపురం, ఫిబ్రవరి 25 (శ్రీచక్ర) :**

ప్రముఖవిద్యావేత్త, దార్శనికుడు స్వర్గీయ డాక్టర్ గరిగిపాటి రుద్రయ్య చౌదరి వర్ధంతి సందర్భంగా మోడరన్ ఫౌండేషన్ ద్వారా ఎన్నికల సమయంలో సీనియర్ సిటిజన్స్, ప్రత్యేక అవసరాలు గల ఓటర్ల సౌకర్యార్థం ఉపయెగించే నిమిత్తం ఎనిమిది వీల్ ఛైర్స్ లను మోడరన్ విద్యాసంస్థల అధినేత లయిన్ జి.వి.రావు ఆదివారం మోడరన్ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో ఆర్డీఓ ఎస్. సుధాసాగర్, మునిసిపల్ కమీషనర్ బి. శ్రీనివాసులకు అందజేసారు. ఈ సందర్బంగా రావు మాట్లాడుతూ సామాజిక సేవా రంగాలలో మోడరన్ ఫౌండేషన్ చేస్తున్న కృషికి రుద్రయ్య చౌదరి భావజాలమే స్ఫూర్తి అని అన్నారు. ఆర్డీఓ సుధాసాగర్ మాట్లాడుతూ దేశానికి వెన్నెముక వంటి ఎన్నికలలో అవసరార్థులైన ఓటర్లకు ఉపయోగపడేలా జి.వి.రావు వీల్ ఛైర్స్ అందజేయడం అభినందనీయమని, విద్యా రంగంలోనే కాక, సామాజిక సేవారంగంలో కూడా రావు చురుకైన పాత్ర పోషించి అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు మాట్లాడుతూ పరిపూర్ణమైన ఆశయంతో చేసే సేవ పదిమందికి ఆలంబనంగా నిలవడంతో పాటు మరింతమంది సేవా భావంతో ముందుకు వచ్చేలా చేస్తుందని, అటువంటి వారిలో జి.వి.రావు ఒకరిగా ఉంటూ ముందుకు సాగడం ప్రశంసనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో మోడరన్ స్టాఫ్ పాల్గొన్నారు.

# ఉమ్మడి తొలి రాష్ట్ర స్థాయి బహిరంగ సభను విజయవంతం చేయండి!

- రామచంద్రపురం జనసేన ఇంచార్జి చంద్రశేఖర్
- కాజులూరులో పార్టీ శ్రేణులతో పోస్టర్ విడుదల చేసిన ఇంచార్జి పోలిశెట్టి






**రామచంద్రపుపురం, ఫిబ్రవరి 25 (శ్రీచక్ర) :**

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం వద్ద ప్రత్తిపాడు లో రాష్ట్ర స్థాయిలో ఈనెల 28న జగనున్న జనసేన-టీడీపీ పార్టీల ఉమ్మడి తొలి బహిరంగ సభ ను విజయవంతం చేయాలని రామచంద్రపురం జనసేన పార్టీ ఇంచార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ ఆపార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈమేరకు ఆదివారం మండల కేంద్రమైన కాజులూరులో మండల అధ్యక్షులు బొండా వెంకన్న అధ్వర్యంలో శ్రీ వెంకటసత్య కళ్యాణమండపంలో జనసేన పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రామచంద్రపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంఛార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ జనసైనికు లంతా పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా రానున్న ఎన్నికల్లో పాటుపడదామని ఈసందర్భంగా పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.వచ్చే బుధవారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రత్తిపాడులో జరగనున్న బారీ బహిరంగ సభ కు రామచంద్రపురం నుండి అదిక సంఖ్యలో జనసమీకరణ చేసి తరలి వెళ్ళేందుకు సమావేశంలో చర్చలు జరిపి దిశ నిర్దేశాలు చేసారు. నియోజకవర్గంనుడి బారీస్తాయిలో జనసైనికులు తరలివెళ్ళి బహిరంగ సభ ను విజయవంతం చేయాలని కోరారు.ఈసందర్భంగాఇంచార్జి చంద్రశేఖర్ చేతులు మీదుగా ఆపార్టీ శ్రేణులతో జనసేన పోస్టర్ ని విడుదల చేసారు.ఈ సమావేశంలో జనసేన పార్టీ కాజులూరు మండల యువత అద్యక్షులు కూనపరెడ్డి శివకృష్ణ,కాజులూరు ఉపాధ్యక్షులు యాళ్ళ వెంకటరమణ, సంయుక్త కార్యదర్శి వేణుగోపాలరావు ,గంగవరం మండల అధ్యక్షులు చిర్రా రాజ్ కుమార్,రామచంద్రపురం రూరల్ మండల అధ్యక్షులు పోతాబత్తుల విజయ్ కుమార్, జిల్లా కార్యదర్శులు సంపత్ సత్యనారాయణ, రామచంద్రపురం రూరల్ వైస్ ప్రెసిడెంట్ గుబ్బల శ్రీనివాస రావు, రామచంద్రపురం టౌన్ యువత అధ్యక్షలు మట్ట దుర్గారావు, ఎంపీటీసీలు షేక్ బాబాజీ సాహెబ్ ,కొప్పిశెట్టి కృష్ణమూర్తి, గొల్లపల్లి సింహాద్రిరావు, గరగ కొండలరావు,సలాది పుష్పావతి, యాళ్ల రవి,చొడిశెట్టి శ్రీను,పెమ్మనబోయున రత్నా కుమార్,కొండమూరి సత్యనారాయణ, పోలిశెట్టి పెద్దబాబు, నామ్ముల నాగేశ్వరరావు,పడాల లోవరాజు, చల్లా బుజ్జి, కొట్టు సాయి చందు,నున్న వెంకటేశ్వరరావు,పడాల శ్రీను తదితర కాజులూరు మండల జనసేన నాయకులు, జనసైనికులు బారీస్తాయిలో పాల్గొన్నారు.

# పాలకోడేరు గ్రామంలో ప్రారంభమైన శ్రీ వేణుగోపాల స్వామివారి నూతన ఆలయ ప్రతిష్ట కార్యక్రమం



**భీమవరం, ఫిబ్రవరి 25 (శ్రీచక్ర) :**

పాలకోడేరు గ్రామంలో వేణుగోపాల స్వామి వారి ఆలయ ప్రతిష్ఠ మహోత్సవం సందర్భం శ్రీ స్వామి వారి దివ్య విగ్రహాలు మేళతాళాలతో గ్రామోత్సవం అత్యంత వైభవంగా జరిగింది.. సోమవారం, మంగళవారం ప్రత్యేక పూజలు, విశేష అభిషేకాలు, హోమాలు అనతరం బుధవారం ఉదయం 10 గంటల రెండు నిమిషాలకు ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం, ఉదయం 11 గంటల నుండి ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించబడునని కమిటీ సభ్యులు తెలియజేశారు..

# ఆకట్టుకున్న విజ్ఞాన భారతి విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు



**భీమవరం, ఫిబ్రవరి 25 (శ్రీచక్ర) :**

భీమవరం రూరల్ మండలం, చిన అమిరం గ్రామంలోని విజ్ఞాన భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ 40వ,వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. ముందుగా విద్యార్థులు సూర్య నమస్కారాలు,యోగా ప్రదర్శన ,కర్ర సాము, కరాటే, కోలాటం, ఫైర్ జంప్ ప్రదర్శనలు అందర్నీ ఆకట్టుకున్నాయి. వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన %ఖ%. తులసి ప్రకాష్, మంతెన రామచంద్ర రాజు, కలిదిండి బ్రహ్మరాజు, %ఖ.నా.వా% ప్రసాదరాజు, అల్లు శ్రీనివాస్, రాజేష్ వర్మ లు బహుమతులు అందించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి విద్య అవసరమని, విద్యతోపాటు మన సంస్కృతి, విలువలతో కూడిన సాంప్రదాయాలను గౌరవించుకోవడం ప్రధాన లక్ష్యమని, అధ్యాపకులతో పాటు తల్లిదండ్రుల బాధ్యత ప్రధానమని అన్నారు. వార్షికోత్సవంలో స్కూలు పూర్వపు విద్యార్థులుతో పాటు , విద్యార్థుల తల్లిదండ్రులు 1500 మంది పాల్గొన్నారని స్కూల్ ప్రిన్సిపాల్ %ఖ%.ఓంకార్ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ సభ్యులు %ణ%. లక్ష్మీపతి, ఆదిత్య మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

## వాస్తవ జీవనానికి అద్దం పట్టిన చిత్రకారుల కుంచె పనితనం

- అంకాల ఆర్ట్స్ అకాడమీలో ఆకట్టుకున్న చిత్రకళ ప్రదర్శన







**భీమవరం, ఫిబ్రవరి 25 (శ్రీచక్ర) :**

అందమైన ఆకృతులు.. రంగురంగులతో అద్భుతంగా కనిపించే చిత్రం... సమాజంలో మారుతున్న వాస్తవ జీవనానికి అద్దం పట్టేలా చిత్రాలు వేయగలిగిన వాడే చిత్రకారుడు.. అటువంటి చిత్రాలు ఆదివారం భీమవరం అంకాల ఆర్ట్స్ అకాడమీలో నిర్వహించిన చిత్రకళా ప్రదర్శనలో సందర్శకులను ఆకట్టుకున్నాయి.. ఈ చిత్రాన్ని ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు అకాడమీలోనే అప్పటికప్పుడు వేసి, తరువాత పోటీకి ప్రదర్శనకు ఉంచారు. ఇందులో చెప్పుకోదగినది భీమవరం ముఖచిత్రానికి అద్దం పట్టి చిత్రం. ఒక చేప, దాని నడుం పైనుంచి త్రిశూలం.. ఆ త్రిశూలాన్ని విడిగా చూస్తే కోడి కత్తులు.. త్రిశూలం మధ్యలో ఇంజక్షన్.. దీని అర్థం ఏమిటంటే ఆక్వా రాజధాని, ఇక్కడ పంచారామ క్షేత్రం, కోడి పందాలు, కలరా వంటి వ్యాధికి ముందు కనిపెట్టిన ఎల్లాప్రగడ సుబ్బారావు.. అర్థం వచ్చేలా చిత్రీకరించాడు. మావుళ్ళమ్మను ఆరాధించటం, ఒక మగువ అందమైన చూపులు, కౌమార దశ బాలికఆహార్యం, పల్లెటూరి వాతావరణం, గోదావరి తీరం, పంచారామ క్షేత్రమహాశివుడి ఆహార్యం, ప్రకృతి చిత్రాలు.. సినీ నటులు సీనియర్ ఎన్టీఆర్, మహేష్ బాబు, ఇలా చూస్తే ప్రకృతి, స్త్రీ, ఆధ్యాత్మికం కలగలిపిన ఈ చిత్ర ప్రదర్శన ఆకట్టుకుంది. అంకాల ఆర్ట్స్ అకాడమీ కమిటీ. నూకల రామానుజరావు, రంగ సుందరీ దేవి ఆర్ట్ స్కూల్, గోపా ఉమామహేశ్వరరావు ఆర్టు గ్యాలరీ భవనంలో చిత్రకళా సంబరం ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుంచి87 మంది చిత్రకారులు ఈ చిత్రకళ సంబరంలో పాల్గొని చిత్రాలు వేశారు. ఈ చిత్రాల అందరిని ఆకట్టుకున్నాయి. ఆదివారం ఉదయం ఈ కార్యక్రమాన్ని ఆనంద గ్రూపు కంపెనీకి చెందిన వదరాజు ముత్తరాజు ఆనంద్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి, ఈ అకాడమీ 60 ఏళ్లుగా చేస్తున్న కళా సేవలు అద్వితీయమని ప్రశంసించారు. అకాడమీ అధ్యక్ష కార్యదర్శులు గ్రంధి వెంకటరావు, కాగిత వెంకటరమణ, కోశాధికారి గోపా సత్యనారాయణ , ప్రముఖులు నల్లం వీరాస్వామి, డివిఎస్ చంద్రజి, చెరుకువాడ రంగ సాయి మాట్లాడుతూ అకాడమీ నీ స్థాపించి 60 ఏళ్ళు అవుతున్నదన్నారు. దాతల సహకారంతో ఈ భవనాన్ని నిర్మించారని, ప్రతి ఆదివారం ఉచితంగా చిన్నారులకు శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నామని చెప్పారు.

## ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసాం..

- రాజకీయాల్లో విశ్వసనీయతకు నిలువుటద్దం ముఖ్యమంత్రి జగన్..
- రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



**భీమవరం, ఫిబ్రవరి 25 (శ్రీచక్ర) :**

గత ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని కూడా అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కిందని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరం నియోజకవర్గ పరిశీలకుడు గా నియమితులైన ఆకివీడుకు చెందిన మోటుపల్లి గంగాధర్ రావు ఆదివారం రాత్రి స్థానిక క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరగబోయే ఎన్నికలలో మరోసారి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. రాజకీయాల్లో విశ్వసనీయతను తిరిగి నెలకొల్పిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఒక ప్రక్క అభివృద్ధితో, మరో ప్రక్క సంక్షేమంతో ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉండి నియోజకవర్గ ఇన్చార్జ్, డిసిసిబి చైర్మన్ పివిఎల్ నరసింహారాజు, క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి వాసురాజు, ఆకివీడు మున్సిపల్ వైస్ చైర్మన్ పుప్పాల పండు, ఇల్లా రాదా, వేగిరాము, విజ్జురోతి విజయకుమార్, వాడపల్లి జగన్ ,కొటికలపూడి ప్రసాద్, అంబటి రమేష్ ,మారా జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# నిన్న విడుదల చేసిన అభ్యర్థులను చూస్తే తెలుస్తుంది బడుగు బలహీన వర్గాల పార్టీ తెలుగుదేశం పార్టీ

**గూడూరు, ఫిబ్రవరి 25(శ్రీచక్ర) :**

పార్లమెంట్ అధ్యక్షులు జి నరసింహ యాదవ్ ముఖ్య అతిథిగా పార్టీ కార్యాలయం నందు ప్రెస్ మీట్ నిర్వహించిన-పాశిం సునీల్ కుమార్,మాజీ శాసన సభ్యులు, నియోజకవర్గం అభ్యర్థి మాట్లాడుతూ మొదటి అభ్యర్థుల జాబితాలో ఎక్కువగా ఎస్సీలకు ప్రాధాన్యం ఇచ్చిన ఘనత టీడీపీది నిన్న తొలి జాబితాలో ఎస్సీ వర్గానికి సముచిత ప్రాతినిధ్యాన్ని తెలుగుదేశం పార్టీ, చంద్రబాబు నాయుడు కల్పించారు. 18 సీట్ల వరకు ఎస్సీ మాల, ఎస్సీ మాదిగలకు ఇచ్చారు. ప్రతీ ఎస్సీ నాయకుడు గర్వంగా చెప్పుకునే విషయం టీడీపీ బడుగు బలహీన వర్గాలకు చెందిన పార్టీ అని మరోసారి ప్రూవ్ అయ్యింది. గత ఐదేళు ్లగా ఎస్సీలను ఈ ప్రభుత్వం అనిచివేసింది ఎస్సీలను కేవలం ఓటు బ్యాంక్ గా భావించారు.అక్రమాలపై ఈసారి పోరాడేందుకు సిద్ధంగా ఉన్నాం జాబితాలో 63 మంది అభ్యర్థులు పట్టభద్రులు ఉన్నారు.ముగ్గురు అభ్యర్థులు వృత్తిరీత్యా వైద్యులు.ఒక అభ్యర్థి ఐఏఎస్ అధికారి ప్రజల ప్రయోజనాల కోసం పని చేసే నాయకులను కూటమి ఎంపిక చేసింది మరోవైపు చూస్తే తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల జాబితా సంచలనం రేపుతోంది తెలుగుదేశం పార్టీ అభ్యర్థల జాబితాను చూసి తాడేపల్లి ప్యాలెస్ లో వణుకు మొదలైంది.వైసీపీకి ఈ ఎన్నికల్లో పోటీ చేయడానికి కనీసం అభ్యర్థులు దొరకడం లేదు వైసీపీ ప్రకటించిన ఇన్ ఛార్జ్ లు ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు కారన్న జగన్ వ్యాఖ్యలే దీనికి నిదర్శనం ప్రభుత్వం అణగదొక్కిన ఎస్సీలకు ఈ జాబితాలో సముచిత స్థానం కల్పించారు.



మొత్తంగా ఎస్సీలకు 19 సీట్లు ఇచ్చామని గర్వంగా చెప్పుకుంటున్నాం.నాకు ఈ రోజు సీటు రావడానికి కారకులైన పెద్దలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి,బీద రవిచంద్ర,నరసింహ యాదవ్, ప్రముఖ పారిశ్రామిక వేత్త గంగా ప్రసాద్,ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నెలబల్లి భాస్కర్ రెడ్డి, పార్టీ అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు,కొండూరు వెంకటేశ్వర్లు రాజు, బిల్లు చెంచురామయ్య, అబ్దుల్ రహీమ్,ఇశ్రాయల్ కుమార్,నాగేశ్వరరావు,పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొమ్మనేటూరులో మాజీ ఎమ్మెల్యే పాశంకు ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు

**గూడూరు రూరల్, ఫిబ్రవరి 25(శ్రీచక్ర) :**

కొమ్మనేటూరులో మాజీ ఎమ్మెల్యే పాశం ఆధ్వర్యంలో టిడిపిలో చేరిన150కుటుంబాలు. మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ కు గజమాలతో సత్కరించి, పూలతోస్వాగతం పలకడం జరిగింది ఆకాశం నీలిరంగులో ఉంటే, కొమ్మనేటూరులో రోడ్లు మాత్రం పసుపు రంగు పూసుకుని దర్శనమిచ్చాయి దీనికి కారణం కొమ్మినేటూరులో మెజార్టీ కుటుంబాలు టిడిపిలో చేరిన ప్రధాన కారణం. వైసీపీ నుంచి టిడిపిలో చేరిన 150 కుటుంబాలతో గ్రామం మొదటి నుంచి ర్యాలీ చేస్తూ, గ్రామంలో ఏర్పాటు చేసిన సభ వేదిక వద్దకు చేరుకున్నమాజీ ఎమ్మెల్యే పాశం,వైసీపీ నుంచి టిడిపిలో చేరిన గ్రామ నాయకులు. వైసీపీలో తగిన ప్రాధాన్యత లేకుండా, సరైన గౌరవం లేకపోవడం వలన ఈరోజు టిడిపిలో చేరుతున్నట్లు గ్రామ నాయకులు సురేష్ రెడ్డి, బాలకృష్ణ రెడ్డి కొమ్మనేటూరులో టీడీపీ హయాంలోనే అభివృద్ధి జరిగిందని, ఈ వైసీపీ ప్రభుత్వంలోకనీసం సిమెంట్ రోడ్డు కూడా వేయలేదని, టిడిపి తోనే అభివృద్ధి సాధ్యమని, అందుకే టిడిపిలో చేరుతున్నామని తెలియజేసిన కొమ్మనేటూరు గ్రామస్తులు స్థానికుడైన మాజీ ఎమ్మెల్యే పాసిం సునీల్ కుమార్ నే గూడూరు ఎమ్మెల్యేగా గెలిపించుకునేందుకు అహర్నిశలు కష్టపడి పనిచేస్తామని ప్రమాణం చేసిన కొమ్మనేటూరులో వైసీపీ నుంచి టిడిపిలో చేరిన గ్రామస్తులు టిడిపి ప్రవేశపెట్టిన 6 పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి అభివృద్ధి చేయాలంటే కచ్చితంగా మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ని గూడూరు ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని,ప్రమాణం చేసిన, వైసీపీ నుండి టిడిపిలో చేరిన గ్రామ నాయకులు. రాష్ట్ర మొత్తం టిడిపి గాలి వీస్తుందిఅని, దానిని చూసే అన్ని జిల్లాలలోవైసీపీ నుంచి టీడీపీలోకి వలసలు మొదలయ్యాయి అని, అదేవిధంగా గూడూరు నియోజకవర్గంలో ఇప్పటికే చాలా గ్రామాల నుంచివైసీపీ నుంచి టిడిపిలో చేరడం జరిగిందని, ఈరోజు కొమ్మనేటూరు గ్రామంలో 150 కుటుంబాలు చేరడంచాలా సంతోషకరమని,వైసిపి నుండి టిడిపిలో చేరిన వారికిపార్టీలు తగిన గౌరవం ఉంటుందని,పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి, నియోజకవర్గ అభివృద్ధి తన ప్రధాన



లక్ష్యం అని, రాబోయే ఎన్నికలలో గూడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నన్ను గూడూరు ఎమ్మెల్యేగా గెలిపించుకుంటే, మీ రుణం తీర్చుకుంటానని, మీకు చేతులు జోడి నమస్కరిస్తున్నాను అని తెలియజేసిన గూడూరు మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశం సునీల్ కుమార్. వైసీపీ నుంచి టిడిపిలో చేరిన 150 కుటుంబాల వారికి, టిడిపి కండువా కప్పి టిడిపి పార్టీలో ఆహ్వానించిన గూడూరు మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ అనంతరం వైసిపి నుంచి టీడీపీలో చేరిన నాయకులు సురేష్ రెడ్డి బాలకృష్ణారెడ్డి ఏర్పాటుచేసిన అల్పాహార విందులో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ కుమార్ వైసీపీ నుంచి టిడిపి చేరిన వారిలో సురేష్ రెడ్డి బాలకృష్ణారెడ్డి,రత్నయ్య,కృష్ణయ్య,రాజారెడ్డి, శ్రావణ్ రెడ్డి, పెనమాల రమణయ్య, వీరమాస వెంకట్రామయ్య, గుర్రాల కోటేశ్వరయ్య, గడ్డం వీరాగయ్య, సాయి, హరినాథ్ రెడ్డి, సురేంద్ర రెడ్డి, చెన్నయ్య పలువురు టిడిపిలో చేరారు.

## తిరుపతి జిల్లా కాంగ్రెస్ సమావేశంలో పాల్గొన్న సత్యవేడు నియోజకవర్గ ఎమ్మెల్యే ఆశావహులు అభ్యర్థి ఎంటెక్ బాబు,నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు ఎస్కే గౌస్ మొహిద్దిన్

**సత్యవేడు, ఫిబ్రవరి 25 (శ్రీచక్ర) :**

కాంగ్రెస్ పార్టీ మార్చి 1వ తేదీన ఏపీ సి సి ఆధ్వర్యంలో తిరుపతిలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసే భాగంగా ఈరోజు తిరుపతి గాంధీ భవన్ లో ఏర్పాటుచేసిన ఉమ్మడి చిత్తూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ సర్వసభ్య సమావేశానికి డిసిసి అధ్యక్షులు, మాజీ కేంద్రమంత్రి చింతామోహన్, తిరుపతి జిల్లా అధ్యక్షులు, ఏపీసీసీ ఉపాధ్యక్షులు, ముస్లిం మైనారిటీ తిరుపతి జిల్లా అధ్యక్షులు పటేల్ అబ్దుల్ మజీద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది, ఒకటో తేదీ భారీ బహిరంగ సభ సమీక్ష సమావేశంలో వివిధ రకాల పార్టీ కార్యక్రమాలపై చర్చించడం జరిగింది, అందులో భాగంగా సత్యవేడు నియోజకవర్గం ఎమ్మెల్యే ఆశావహులు అభ్యర్థి ఎంటెక్ బాబు , కాంగ్రెస్ పార్టీ నాయకులందరినీ కలవడం జరిగింది, అందులో భాగంగా, మాజీ మంత్రివర్యులు, చింతామోహన్, ఏపీ ఉపాధ్యక్షులు, దొడ్డ రెడ్డి రాంభూపాల్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, సిటీ ప్రెసిడెంట్, గోపి గౌడ్, మిగతా కాంగ్రెస్ పార్టీ నాయకులను మర్యాదపూర్వకంగా కలిసి సత్యవేడు నియోజకవర్గంలో మైనార్టీ అధ్యక్షులు ఎస్కే గౌస్ మొహిద్దిన్ విస్తృతస్థాయిలో ప్రసారం చేస్తున్నారు. ముస్లిం మరియు క్రైస్తవ మైనార్టీలు ఎంటెక్ బాబుకి అండగా ఉంటామని గౌస్ మొహిద్దిన్ చెప్పడం జరిగింది , రాష్ట్రంలో షర్మిల రెడ్డి గారి నాయకత్వం వర్ధిల్లాలని కాంగ్రెస్ పార్టీ, దేశంలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రిగా చూడాలని, దీనికోసం ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ ఓటేయాలని తెలియజేశారు, ఒకటో తేదీ జరిగే సభకు ప్రతి ఒక్కరూ రావాలని, సభను విజయవంతం చేసుకుందామని ఎంటెక్ బాబు మరియు గౌస్ మొహిద్దిన్ అన్నారు.



# పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరికి సముచిత స్థానం

- రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

**భీమవరం, ఫిబ్రవరి 25 (శ్రీచక్ర) :**

పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరికి సముచిత స్థానం దక్కుతుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. వీరవాసరం మండలం వైసిపి పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన గుబ్బల శ్రీనివాస్ ఆదివారం రాత్రి స్థానిక క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి 2019 ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని కూడా అమలు చేశారని అన్నారు. ప్రజల్లోకి వెళ్లి ఓటు అడిగే హక్కు మన వైసీపీ పార్టీకి మాత్రమే ఉందని ఆయన అన్నారు. పార్టీ చెందిన ప్రతి ఒక్కరు కూడా రాబోయే ఎన్నికలలో సైనికుల మాదిరిగా పని చేసి పార్టీని అత్యధిక మెజార్టీ సీట్లతో అధికారంలోకి తీసుకువచ్చేందుకు కృషి చేయాలని



ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వీరవల్లి రాధాకృష్ణ, చుండూరి ముసలయ్య, గుడాల అయ్యవార్లు, రేవు నాగరాజు,వేంద్ర నాగరాజు, కట్టా తిరుపతిరావు, నాగేంద్ర పాల శ్రీను, బొక్కా నాగేశ్వరరావు, పాలకృష్ణ, బొక్క నాగేశ్వరరావు, పిల్లి కృష్ణ, బొక్కా శివ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం కేసులో వ్యక్తి అరెస్ట్



**గూడూరు రూరల్, ఫిబ్రవరి 25(శ్రీచక్ర) :**

గూడూరు రైల్వే స్టేషన్లో అక్రమంగా మద్యం కలిగివున్న గూండాల నాగేంద్ర అనే వ్యక్తి ని అదుపులోకి తీసుకుని అతని వద్ద వున్న కర్ణాటక రాష్ట్రం కు చెందిన మద్యం స్వాధీనం చేసుకున్న గూడూరు ఆర్ పి ఎస్ ఐ కొండప నాయుడు నెల్లూరు రైల్వే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, నెల్లూరు రైల్వే సీఐ భుజంగరావు గారి సూచనల మేరకు, ఆర్పీఫ్ ఎస్ఐ కె. కొండప నాయుడు మరియు గూడూర్ జి అర్ పి సిబ్బంది అయిన ఆర్పీసీ 135, 67 అనువారి తో కలసి గూడూర్ రైల్వేస్టేషన్ చుట్టుప్రక్కల నేరములుజరగకుండా, మరియు ఎన్నికల సంధర్భంగా ఎలాంటి అక్రమ మధ్యం మరియు నగదు రవాణా అవకుండా చూడు నిమిత్తం గస్తీ తిరుగుచుండగా, అదే సమయములో వారికి రాబడిన ఖచ్చితమైన సమాచారం మేరకు మరియు పైఅధికారుల ఆదేశాల మేరకు, 2024 వ సంవత్సరం ఫిబ్రవరి నెల 24వ తేదిన రాత్రి 10.30 గంటలకు గూడూర్ రైల్వే స్టేషన్ ప్లాట్ ఫామ్ 1 లో దక్షిణం చివరన నిలబడి వున్న గుండాలనాగేంద్ర తండ్రి శ్రీహరి, వయసు 36 సం%శ్రీశ్రీ% లు, టీ పి గూడూర్ మండలం నెల్లూరు టౌన్ అను అతన్ని తనిఖీ చేయగా అతని వద్ద బెంగుళూరు కి చెందిన %ష్ట్రశీవస్త్రుఝతీఎవఅ% టిన్ బీర్లు- 48 ఒక్కొక్కటి 500 %మీా% లు దొరక గా అవి అతను బెంగుళూరు నుండి ఎలాంటి అనుమతి కానీ రశీదులు కానీ లేకుండా అక్రమంగా తెస్తునట్టు గా చెప్పగా, అతన్ని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుండి %ష్ట్రశీవస్త్రుఝతీఎవఅ% టిన్ బీర్లు- 48 ఒక్కొక్కటి 500 %మీా% లను స్వాదీన పరుచుకుని పై సంఘటనలకు సంబంధించి గూడూర్ రైల్వే పోలీస్ స్టేషన్ నందు %ఎతీ. అశీ 24/2024 బ/o 34(ఛ%) ఏపీ ఎక్సైజ్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి సదరు ముద్దాయి ని అరెస్ట్ చేసి జైల్ కి పంపడం జరిగింది అని కొండప్ప నాయుడు తెలియజేశారు.

## గూడూరులో ప్రశాంతంగా గ్రూప్ 2 పరీక్షల



**గూడూరు రూరల్, ఫిబ్రవరి 25 (శ్రీచక్ర) :**

ఆర్డీవో కిరణ్ కుమార్ ఆధ్వర్యం లో ఏర్పాటుచేసిన అధికారులు గూ డూరు పట్టణంలో ఐదు కేంద్రాలలో ప్రశాంతంగా గ్రూప్ 2 పరీక్షలు జరిగాయి. ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా గూడూరు ఆర్డీ వో కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో అధికారులు పకడ్బందీ చర్యలు తీసు కున్నారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. గూడూరులో ఐదు కేంద్రాలలో ఏపీపీఎస్సీ గ్రూప్ 2 పరీక్షలు జరిగాయి. స్థానిక డి ఆర్ డబ్ల్యు నారాయణ ఇంటర్మీడియట్ జూనియర్ కాలేజ్ స్కూల్, ఆది శంకర, ఎస్ కే ఆర్ లతో పాటు కోటలోని ఎన్.బి.కె.ఆర్ విద్యాసంస్థల్లో పరీక్షలు జరిగాయి. పరీక్షలకు హాజరవుతున్న అభ్యర్థులు ఉదయం తొమ్మిది గంటలకే వారి పరీక్ష కేంద్రాల వద్దకు చేరుకున్నారు. పది గంటల నుండి ఒంటిగంట వరకు పరీక్ష నిర్వహించారు. పరీక్ష రాస్తున్న వారి గుర్తింపు కార్డు, హాల్ టికెట్లు అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి లోనికి అనుమతించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాట్లను తహసిల్దార్ కరుణ కుమార్ డీఎస్పీ సూర్యనారాయణ రెడ్డి పరిశీలించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## చెప్పాడు అమలు చేశాడు




**బాలాయపల్లి, ఫిబ్రవరి 25(శ్రీచక్ర) :**

ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చెప్పాడంటే తప్పనిసరిగా అమలు చేయడం ఆయన నైజం అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి రాయి దేవికా చౌదరి పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాదయాత్ర లో అక్క చెల్లెమ్మలకు ఏ మాట అయితే ఇచ్చాడో అవన్నీ అమల చేసిన ఘనత జగన్ మోహన్ రెడ్డికి తగునన్నారు. అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రతి కుటుంబాన్ని ఈ ఐదేళ్లలో పలకరించారని గుర్తు చేశారు. ఆ సంక్షేమ పథకాలు ఆ కుటుంబంలో అందుతున్నాయా లేవా అని తెలుసుకున్న మొట్టమొదట ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డిని కొనియాడారు.

**గారడి చేయడం చేతకాదు..**

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లాగా ప్రజలను గారడ చేయడం వైయస్ జగన్మో హన్ రెడ్డికి చేతకాదని చెప్పారు. మద్యపానం నిషేధం చేస్తామని అప్పటి చంద్రబాబు నాయుడు చెప్పి చేయకుండా పోయాడు. కాపులకు ఓ స్థానం కల్పిస్తామన్నాడు అది కాస్త మరిచిపోయాడు. ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి కాపులకు ప్రతి దాంట్లో స్థానం కల్పించిన మొట్టమొదట వ్యక్తి ఎవరు అంటే రాజశేఖర్ రెడ్డి తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి అని గుర్తు చేశారు. షర్మిలమ్మ అన్నని వదులుకోవటం బావ్యం కాదని తెలిపారు. ప్రజలను మోసం చేస్తూ గారడి మాటలు చెప్పుకునే ఘనత బాబు గారిది అని గుర్తు చేశారు.

# ఆదిశంకరలోప్రశాంతంగా గ్రూప్ 2పరీక్షలు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన గూడూరు రూరల్ ఎస్ఐ మనోజ్ కుమార్





**గూడూరు రూరల్, ఫిబ్రవరి 25(శ్రీచక్ర) :**

గూడూరు పట్టణంలోని ఆదిశంకర కాలేజీలో గ్రూప్ 2 పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయి. రూరల్ ఎస్సై మనోజ్ కుమార్ పరీక్ష కేంద్రాల వద్ద క్షుణ్ణంగా పరిశీలించి లొపలికి అనుమతిస్తున్నారు గూడూరు పట్టణంలోని ఆదిశంకర కాలేజీలో లో నిర్వహిస్తున్న గ్రూప్ టు పరీక్షా కేంద్రాలను గూడూరు రూరల్ ఎస్ఐ మనోజ్ కుమార్ ఆదివారం తనిఖీ చేశారు. ఎలాంటి అవకతవకలు జరగకుండా పటిష్టంగా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకున్నారు..ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాలను తనిఖీ చేస్తూ గ్రూప్ 2పరీక్షల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలుజరగకుండా పక్డబందీ చర్యలు తీసుకున్నారు పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, ఏ ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించకుండా ముమ్మర తనిఖీలు నిర్వహించారు పరీక్ష కేంద్రాల్లోకి క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి అనుమతించారు. మొబైల్ ఫోన్లు కూడ బయటే డిపాజిట్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.పరీక్షా నిర్వహణ అధికారులు చాలా జాగ్రత్తగా ఉండాలని తెలిపారు ఇతరులు ఎవరు కూడా పరీక్ష కేంద్రాలలో రాకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. పరీక్షా కేంద్రాల సమీప ప్రదేశాల్లో 144 సెక్షన్ అమలు పరచడంతో పాటు పరీక్షా కేంద్రాల వద్ద త్రాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. గ్రూప్ 2పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, అవకతవకలు జరగకుండ ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు.


# కలకలం రేపుతున్న దారి దోపిడీలు

- **దారిదోపిడిగాళ్లకు, నేరపూరిత మరియు అక్రమ రవాణా గాళ్లకు అడ్డగా మారిన గ్రామీణ రహదారి**

**నాగలాపురం, ఫిబ్రవరి 25(శ్రీచక్ర) :**

ప్రశాంత గ్రామీణ ప్రాంతాల ప్రజలలో ఆందోళన, భయం శ్రీసిటీ పరిశ్రమల కార్మికులు ఉద్యోగస్తులపై దారిదోపిడి గాళ్ళ వీరంగం.12 గ్రామపంచాయతీలు వాటికి చెందిన హ్యాబిటేషన్ గ్రామాలు దాదాపు 47 గ్రామాలు వున్న చిన్నపాండూరు నుంచి నాగలాపురం వరకు ఉన్న ఈ గ్రామీణ ప్రాంత రహదారిని తమకు అనుకూలంగా మార్చుకొని నేరపూరిత ఆలోచనలు ఉన్న నేరాలకు అక్రమాలకు పాడుతున్న దారి దోపిడీ దొంగలు మరియు అక్రమార్కులు.పోలీసు శాఖకు సవాల్గా మారిన వైనం.వెంటనే తాత్కాలిక తనిఖీ కేంద్రం ఏర్పాటుచేసి నిఘా పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందంటున్న స్థానికులు. పోలీసు శాఖ జిల్లా అధికారి వెంటనే చర్యలు చేపట్టాలని కోరుతున్న ప్రజలు. సత్యవేడు నియోజకవర్గంలోని చిన్నపాండూరు నుండి నాగలాపురం వరకు ఉన్న గ్రామీణ రహదారి లో ఈ మధ్యకాలంలో దారిదోపిడీలు జరుగుతుండడం(వెలుగులోకి రానివి ఎన్నో) జన సంచారం లేని ప్రయాణికుల రద్దీ కూడా అంతగా లేని ఈ రహదారిలో అక్రమ రవాణా జరుగుతుండడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. మరోవైపు చిన్నపాండూరు నుండి నాగలాపురం వరకు దాదాపు 40 పైనే గ్రామాలు ఉన్నాయి అదే కాకుండా నియోజకవర్గంలోని ఇటువైపు మండలాలను అటువైపు మండలాలకు వెళ్లే మరియు కలిపే ప్రధాన రహదారి ఇదే కావడం గమనార్హం...(షార్ట్ కట్ పరంగా) అందులోనూ ఈ రహదారి లోనే శ్రీ సిటీ ఈ రహదారి పొడవునా మరియు నాగలాపురం పిచ్చాటూరు మండలాలలో పనిచేసే కార్మికులు షార్ట్ కట్ కావడంతో ద్విచక్ర వాహనాలలో ప్రయాణిస్తుండడం గమనించాల్సిన విషయం. దాదాపు 40 కిలోమీటర్ల పొడవైన ఈ రహదారి ఇప్పటికే దాదాపు 5- 6 సంవత్సరాలుగా బీటలు వారి... గుంతల మయమై నడకదారి తప్ప ఏ వాహనాలు ప్రయాణించలేనంత దారుణ దుస్థితిలో ఉండడం అడపాదప ప్రయాణాలలో ప్రమాదాలు చోటుచేసుకుండడంతో తలలు పట్టుకొని గత్యంతరం లేక దేవుడిపై భారం పెట్టి ప్రయాణాలు చేస్తూ కాలం వెళ్లగకుతున్న స్థానిక ప్రజలకు రెండు మూడు మండలాల ప్రజలకు, ముఖ్యంగా ఉద్యోగస్తులకు ఈ మధ్యకాలంలో ఈ దారి దోపిడీలు జరుగుతుండడం భయాందోళనకు గురవుతున్న పరిస్థితి.ఈ మధ్యకాలంలో ఇదే రహదారిపై ఓ హత్య జరగడం కూడా కొసమెరుపు.... ఆ కేసులో పోలీసులు ఎంతవరకు పురోగతి సాధించారు తెలియాల్సి ఉంది. ప్రయాణ ప్రాధాన్యతను, శాంతి భద్రతల అవసరాన్ని పోలీసు శాఖ గుర్తించి... సత్యవేడు సిఐ పుత్తూరు డిఎస్పి జిల్లా ఎస్పీ గారికి ఇక్కడ పోలీసు శాఖ తరపున నిఘా పెట్టడం ఎంత అవసరమో... అక్రమ రవాణాను అడ్డుకోవడం కోసం తాత్కాలిక చెక్పోస్ట్ ఎంత అవసరమో... ఇలాంటి చర్యలు తీసుకోవడంతో భయాందోళనకు గురవుతున్న ఈ గ్రామీణ ప్రాంత ప్రజలకు భరోసా ఇవ్వడం ఎంత అవసరమో.... నివేదిక ఇచ్చి ఆ దిశగా వెంటనే యుద్ధ ప్రాతిపదికన నిఘాను పటిష్టం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, మరోవైపు వీరంగం సృష్టిస్తున్న ది ఒక దారి దోపిడీ గాళ్లే కాదు.. ఇసుక అక్రమ రవాణా చేస్తూ రెచ్చిపోతున్న ఇస్మాసులకు, రేషన్ బియ్యాన్ని అక్రమ రవాణా చేస్తున్న పోరంబోకు ఎదవలకు, గ్రామీణ ప్రాంతాలలో పెట్రోల్ మరియు మద్యాన్ని అక్రమ రవాణా చేస్తూ అమ్ముకుంటున్న సులువైన మార్గంలో డబ్బు సంపాదించాలని ఆలోచనతో ఉన్న వెధవలను కట్టడి చేసినట్టు కూడా అవుతుందనే విషయాన్ని కూడా పోలీసు శాఖ పరిగణంలో తీసుకుంటే మంచిది. సత్యవేడు, నాగలాపురం పోలీస్ స్టేషన్ల పరిధిలో రెండు చెక్పోస్టులు సత్యవేడు మండలం రేపల్లెవాడ సమీపంలో... నాగలాపురం మండలం తీపి కోట- డిపి పాలెం సర్కిల్ వద్ద మరో చెక్పోస్టు ఏర్పాటుచేసి రెండు పోలీస్ స్టేషన్ల సిబ్బంది సంయుక్తంగా విధులు నిర్వహిస్తే ప్రయాణ భయం లేకుండా ప్రయాణికులకు రక్షణ కవచంలా ఉంటుందని గుర్తించాలి. చమ్మత్ కండ్రిగ లో ఉన్న క్వారీ యజమానులు కూడా తమ వ్యాపార లావాదేవీలకే పరిమితం కాకుండా పోలీసు శాఖకు కూడా వారి యాజమాన్యులు సహకరించి నిఘా కోసం నిఘా నేత్రాల కెమెరాలు ఏర్పాటు చేయూత ఇస్తే స్థానికంగా అభినందపూర్వకంగా ఉంటుందనే విషయాన్ని కూడా గుర్తించాలి.








# భూ అక్రమపై పోలీసులకు ఫిర్యాదు

**బాలాయపల్లి, ఫిబ్రవరి 25(శ్రీచక్ర) :**

మండల కేంద్రం నెంబర్ 121/1లో ఉన్న ప్రభుత్వ భూమిని కొంతమంది ఆక్రమించారని ఆదివారం గ్రామ సర్పంచి దట్టం అంజలి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ గ్రామ నడిబొడ్డు రూ కోట్లు విలువ చేసే భూమిని భూ కబ్జాదారులు కబ్జా చేస్తున్న రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యంగా ఉన్నారని తెలిపారు. ఈ ప్రభుత్వ భూమిని ఎవరు ఆక్రమించుదని హైకోర్టు నుంచి ఉత్తరవులు ఉన్న ఆ ఉత్తర్వులను బే కాతయారు చేసి ఆక్రమిస్తుంటే అధికారులు చూద్దాం అన్యాయంగా ఉందని తెలిపారు. గ్రామ ప్రథమ పౌరురాలుగా ప్రభుత్వ భూమిని ఆక్రమించోదని పలుమార్లు చెప్పిన ఆక్రమిస్తు న్నారు అని తెలిపారు. ప్రభుత్వ భవనం నిర్మించుకునేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది అన్నారు.


25-2-2024
18-8-2023
24-2-2024
M.R.O.
V.R.O
24-2-2024
SARPANCH



# ఎండుతున్న పంటలు...మండుతున్న ఎండలు

- **చెరువులను నమ్ముకోని వరి**
- **గుంతలు నుంచి ట్రాక్టర్లుతో తోడుతున్న నీళ్ళు**
- **పెట్టిన పెట్టుబడి రాదు**

**బాలాయపల్లి, ఫిబ్రవరి 25(శ్రీచక్ర) :**

పంట చేతికందే సమయంలో పంట పొలాలు ఎండిపోవడంతో రైతుల గుండెలు పగులుతు న్నాయి. చెరువులను నమ్ముకోని వరి పంటలు సాగు చేస్తున్న రైతులకు కష్టాలు తప్పడం లేదు. చెరువులో నీళ్ల ఎండలు అధికం కావడంతో నీళ్ళు అడుగంటాయి.ఇక అర కొర నీళ్ళు పంట కాల్వల ద్వారా సరఫరా కాకపోవడంతో పంట చేతికి వచ్చే సమయంలో సాగునీరు కొరతతో ఎండిపోతుందని రైతులు అందిన కాడకల్లా అప్పులు చేస్తున్న సంఘటనలు మండలంలోని పిగిలాం కోత్తపాళెంలో లోకానాం ఉంది. సాగు నీళ్ళు పట్ల పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. దీంతో వరి పంటలు సాగు చేసిన రైతులకు పంట చేతికందే సమయానికి నీళ్ల అందక పంటలన్నీ ఎండిపో తున్నాయి. దీంతో ఏమి చేయాలో తెలియక రైతులు వరి పంటలను కాపాడుకునేందుకు ట్రాక్టర్ల కు పంపు చెట్లు ఏర్పాటు చేసుకుని పంటను కాపాడుకునేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు.



**200 ఎకరాలు పంట ఎండుతుంది..**

మండలంలోని పిగిలాం కొత్తపాళెం గ్రామ ఊర చెరువు కింద 200 వందల ఎకరాల భూమి ఉండగా, రైతులు వరి పంటలు సాగు చేశారు. వర్షాలు కురుస్తాయని రైతులు వరి సాగు చేశారు. తీర వర్షాలు కురవకపోవడంతో పెట్టుబడి అయిన వస్తుందని అందిన కాకి అప్పులు చేసి పంటలు కాపాడుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. మండలంలోని పిగిలాం కొత్తపాళెం గ్రామ చెరువు కు గంగ నీళ్ల ఇరిగేషన్ శాఖ అధికారులను కోరినా తెలిపారు. అయిన ఫలితం లేదని చెప్పారు.గంగ నుంచి సాగు నీరందేలా చూడాలనీ ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

**పట్టించుకునే వారు లేరు ...పండుయ్య... రైతు పిగిలాం కొత్తపాళెం :**



చెరువు నీళ్ళు నమ్ముకుని అప్పులు చేసి వరి పంట సాగు చేస్తున్నాం. ఎండలు అధికంగా ఉండడంతో చెరువులో నీళ్ల ఆవిరి అయిపోయాయి. పంటల కాపాడుకునేందుకు అవస్థలు పడుతున్న పట్టించు కునే వారే లేరు.

**గంగానీళ్లు ఇచ్చే ఆదుకోండి- కమలమ్మ పిగిలాం కొత్తపాళెం మహిళ రైతు..**



చెరువు గంగ నీలి ఇచ్చి పంటలు కాపాడండి అయ్యా అంటూ మహిళ రైతు ఆవేదన వ్యక్తం చేశారు. గంగ నీళ్ల ఇవ్వకపోతే ఇప్పటివరకు పెట్టిన పెట్టుబడి బూడిదలో పోసిన పన్నీర్ల అవుతుందని తెలిపారు.

**చేతులు ఎత్తి దండం పెడుతా..-మునయ్య పిగిలాం కొత్తపాలెం రైతు**



సారు అందిని కాడ కల్లా అప్పులు చేసి పంటలు కాపాడేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాం అధికారులకు నాయకులకు దండం పెడతా గంగనీల్లి ఇచ్చి మా ప్రాణాలు కాపాడండి అంటూ రైతు కన్నీరు పెట్టుకున్నారు.

# కోటలో ఆరు దుకాణాల్లో చోరీలు

- **1,50,000 నగదు గల్లంతు**
- **కోటలో ఒక్కసారిగా ఉలిక్కిపడ్డ వ్యాపారస్తులు**

**కోట, ఫిబ్రవరి 25(శ్రీచక్ర) :**



కోట పట్టణంలో ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే ప్రధాన మార్గంలో శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు 5 దుకాణాలు, ఒక గృహంలో చోరీకి పాల్ప డ్డారు. దుకాణదారులు ఇచ్చిన సమాచారం మేరకు పలు చోట్ల 1,50,000 చోరీ అయినట్లు గుర్తించారు.ప్రధాన ఆర్ అండ్ బి రహదారి ప్రక్కనే ఉన్న కానిపాకం వినాయక పండ్ల దుకాణంలో 70,000, శ్యాం సుందర పురంలో ఒక ఇంటిలో 60,000,టీ దుకాణం,టిఫిన్ సెంటర్,ఫ్రూట్స్ షాప్‌లో 6 చోట్ల గుర్తు తెలియని దుండగులు ఒక్క సారిగా చోరీకి పాల్పడ్డారు. అయితే దుకాణాల తలుపులను బద్దలు కొట్టి,సీసీ కెమెరాలు ధ్వంసం చేసి దుకాణాల్లో చోరీకి పాల్పడ్డారు.దుకాణాదార్ల ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.క్లూస్ టీం దుకాణాల పరిశీలించి ఆధారాలు సేకరించారు.ఈ సంఘటనపై కోట ఎస్సై నాగబాబును వివరణ కోరగా దుకాణాదారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టామన్నారు.

# సిపిఐ పోరాటాలలో ప్రజలు భాగస్తులు కావాలి



**తాడేపల్లిగూడెం/పెంటపాడు, ఫిబ్రవరి 25 (శ్రీచక్ర) :**

సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు పెంటపాడు మండలంలోని అల్లంపురం గ్రామంలో సిపిఐ పెంటపాడు మండల సమితి కార్యదర్శి కలింగ లక్ష్మణరావు సారధ్యంలో సిపిఐ నిధి సేకరణ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు కూడా సిపిఐ పోరాటాలకు , విరాళాలు ఇస్తూ,అవసరమైన వేళలో పోరాటాలకు సహకరించాలని అన్నారు. సిపిఐ ఏర్పడినప్పటి నుండి ప్రజల పక్షాన పోరాడుతుందని, ప్రజా సమస్యలే తమ సమస్యలని, పార్టీలతో సంబంధం లేకుండా అధికార పార్టీ అయినా,ప్రతిపక్ష పార్టీ అయినా వారి తప్పుడు నిర్ణయాలను ఖండిస్తూ ప్రజలకు మేలు చేసే విధంగా పోరాటాలు చేస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం భారతదేశం భవితవ్యం అజమ్యగోశరమని, కేంద్ర ప్రభుత్వం రైతులపై అవలంబిస్తున్న చర్యలు అమానుషమని, అన్నదాతలను కన్నీరు పెట్టిస్తున్న ఈ ప్రభుత్వం ఎన్నాళ్లో సాగదని, ఎలక్షన్లు వచ్చేసరికి మోడీ, అమిత్ షా లు ప్రజలను మోసగిస్తున్నారని దుయ్యబట్టారు. సామాన్య ప్రజలకు నిత్యం పని అందుబాటులో ఉండేలా గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 200 రోజులు పని దినాలు కల్పించాలని, రెండు పూటల పని కల్పించి,రోజుకు 600 రూపాయలు కనీస వేతనం చెల్లించాలని, డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఇనకోటి వెంకటరావు, దిద్దే నాగేశ్వరరావు, ముప్పిడి ప్రసాద్ లు పాల్గొన్నారు.

# నారసింహునికి శ్రీపుష్పయాగోత్సవం



- **సుందరగిరిపై ముగిసిన కల్యాణోత్సవాలు**
- **సుందరగిరిపై విశేష పూజలందుకుంటున్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారు**

**ద్వారకాతిరుమల, ఫిబ్రవరి 25 (శ్రీచక్ర):**

శ్రీవారి ఆలయానికి దత్తత దేవాలయమైన ఐఎస్ జగన్నాథపురంలోని సుందరగిరిపై స్వయంభూగా కొలువైన శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి దివ్య కల్యాణ మహోత్సవాలు ఆదివారం జరిగిన విశేష కార్యక్రమాలతో ముగిసాయి. భీష్మ ఏకాదశి పర్వదినం మొదలుగా ఆరు రోజులపాటు ఈ ఉత్సవాలను స్మార్త ఆగమ యుక్తంగా, పాంచాహ్నిక దీక్షతో ఆలయ పండితులు, అర్చకులు కన్నులపండువగా నిర్వహించారు. ఉత్సవాలు ముగింపు సందర్భంగా ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి నారసింహుడిని దర్శించుకున్నారు. ఆలయ ఆవరణలో భక్తులకు దేవస్థానం అన్నప్రసాదాన్ని అందజేసింది. సాయంత్రం ఆలయంలో ద్వాదశకోవెల ప్రదక్షిణలు అనంతరం పవళింపు సేవలను వేద మంత్రోచ్చరణల నడుమ అర్చకులు, పండితులు ఘనంగా నిర్వహించారు. ఆలయ ఈఓ వేంద్ర త్రినాధరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి కృషితో కొమరేపల్లి వద్ద హైవే పై బ్రిడ్జి

- **తీరనున్న కోమిరేపల్లి గ్రామ ప్రజల రోడ్డు ప్రమాద కష్టాలు**
- **4 కోట్లతో చేపట్టనున్న పనులు**








**దెందులూరు, ఫిబ్రవరి 25(శ్రీచక్ర) :**

దెందులూరు మండలం కొమరేపల్లి వద్ద జాతీయ రహదారి ప్రజల పాలిట యమపాశంగా మారింది. గుండుగోలను గ్రామానికి వెళ్లి జాతీయ రహదారి దాటుతూ కొమరేపల్లి గ్రామానికి వస్తూ సుమారు ఐదుగురు మృత్యువాత పడ్డారు. ప్రమాదాల జరుగుతున్నాయని స్థానిక ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి దృష్టికి తీసుకు వెళ్లడంతో నేషనల్ హైవే అథారిటీ అధికారులతో మాట్లాడి ఎఫ్ఓబి బ్రిడ్జి నిర్మాణానికి నాలుగు కోట్ల రూపాయలు నిధులు కేటాయించారు. త్వరలోనే టెండర్లు పిలిచి నిర్మాణ పనులు త్వరితగతన పూర్తి చేసి కొమరేపల్లి గ్రామ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి తెలిపారు.



Notice Inviting Tender
(National Competitive Bidding through e-Tendering mode only)

1. The National Highways Authority of India (NHAI) hereby invite bids through **"e-tendering mode"** from experienced firms/organizations (hereinafter referred to as the "Bidders") to bid for the works detailed in the table as mentioned below from the eligible bidders, excluding those firms who have been declared as non-performing by NHAI or the firms those are black listed/debarred for specified period by NHAI.

| Sl. No | Section | NH-No. | Length (in km.) | State | Estimated Cost (in Rs.) |
|---|---|---|---|---|---|
| 1. | Construction of FOB near Gudugolanu village at design Km.1023+520 of six laning of Gudugolanu – Kalaparru section of NH-16 in the State of Andhra Pradesh. | NH-16 (old NH-05) | - | Andhra Pradesh | Rs. 3,89,91,481/- (Excluding GST) |

**Cost of Bid Documents (Non-refundable): Rs. 50,000/-**

1.1 The preliminary requirements (detailed requirements are given in the Bid Document) of bidding firm / contractor for above packages are mentioned as under:

| Bid Security (Rs.) | Average Turn-over during last 3 years (Rs.) (Cr.) | Work of similar nature during last 7 years (Rs.) (Cr.) | Time for completion |
|---|---|---|---|
| Rs. 7,79,830/- | Rs. 1.17 Crore | Single work of Rs. 3.12 Crore. or Two works of Rs. 1.95 Crore. or Three works of Rs. 1.56 Crore. | 3 Months |

(i) **Scope of the Work**: Construction of FOB with staircase, Lift, Ramp, walk way with paved concrete blocks, New Jersey crash barrier and electrical utility shifting.

2. Bidding is open to all eligible bidders under single stage e-tender wizards system bidding procedure.
3. The currency of the contract shall be only in Indian Currency.
4. It is mandatory for all the bidders to have class-III Digital Signature Certificate (With Both DSC Components, i.e. Signing & Encryption in the name of authorized signatory (who will sign the Bid) from any of the licensed Certifying Agency (Bidders can see the list of licensed CA's from the link (https://etenders.gov.in) to participate in e-tendering of NHAI.
5. To participate e-bid submission, it is mandatory for the bidders to get themselves registered their Firm/ Company with the NHAI e-tendering portal (https://etenders.gov.in) and to have user ID & Password.
6. The Bidders, who have already obtained such valid user ID and Password for any other project, need not obtain fresh user ID and Password for the purpose of participation in the present Project.

**1) కొఠారు అబ్బయ్య చౌదరి, ఎమ్మెల్యే దెందులూరు.**

**కొమరేపల్లి ప్రజల కల నెరవేరింది**

కొమరేపల్లి ప్రజలు గుండుగోల నుంచి గ్రామానికి చేరుకునేందుకు రహదారులు లేక ఎన్నో ఇబ్బందులు పడ్డారని ప్రాణాల సైతం పణంగా పెట్టి రోడ్డు దాటుతుండగా మృత్యువాత పడ్డారని వారి బాధలను హైవే అధికారులు దృష్టికి తీసుకువెళ్లి బ్రిడ్జి నిర్మాణం చేపట్టేందుకు ఎమ్మెల్యే కొట్టారు చేసిన కృషి అభినందనీయమని మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కామిరెడ్డి నాని అన్నారు.

**2) దెందులూరు వైసిపి అధ్యక్షుడు కామిరెడ్డి నాని**

**ఎమ్మెల్యే కొఠారు కు కృతజ్ఞతలు: కొమరేపల్లి ప్రజలు**

ఎన్నో సంవత్సరాలుగా కొమరేపల్లి గ్రామ ప్రజల చిరకాల కోరికను తీర్చిన ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. రహదారి లేక ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని ఎమ్మెల్యే కృషితో కొమరేపల్లి వచ్చేందుకు జాతీయ రహదారిపై బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేసిన ఎమ్మెల్యే అబ్బాయి చౌదరికి కొమరేపల్లి ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

**3) పులవర్తి సంతోష్ , స్థానికుడు కొమరేపల్లి,**

# సమన్వయంతో.. ముందుకెళ్తున్న మంత్రి వనిత

- **వైఎస్సార్ సీపీ నేత పెదబాబుతో మాట్లాడుతున్న రాష్ట్ర హెూం శాఖ మంత్రి తానేటి వనిత**
- **ద్వారకాతిరుమల: గోపాలపురం నియోజకవర్గ ఇన్చార్జిగా నియమితులైన రాష్ట్ర హెూం శాఖ మంత్రి**

**వెస్ట్ గోదావరి, ఫిబ్రవరి 25 (శ్రీచక్ర)**



తానేటి వనిత నాయకులను సమన్వయం చేసుకుంటూ ముందుకు దూసుకెళ్తున్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రతిపక్షాలను బలంగా ఢీకొనేందుకు ప్రణాళికా బద్ధంగా అడుగులు వేస్తున్నారు. చిన్న కుటుంబాల్లోనే విభేదాలు ఉంటాయి.. అటువంటిది పెద్ద కుటుంబమైన మన వైఎస్సార్ సీపీలో చిన్నచిన్న అలకలు ఉండటం సహజమని చెబుతూ పార్టీ నేతలు, కార్యకర్తలను సమన్వయం చేసుకోవడంతో పాటు వారికి భరోసానిస్తున్నారు. పార్టీ ముఖ్య నేతలను కలుస్తూ ఎన్నికల వ్యూహ రచన చేస్తున్నారు. ఈ క్రమంలోనే మండలంలోని పంగిడిగూడెంకు చెందిన వైఎస్సార్ సీపీ నేత బొమ్మదేవర సత్య నాగ దుర్గ శ్రీరామ వెంకట నరసింహారావు (పెదబాబు)ను ఏలూరులోని ఆయన నివాసంలో శనివారం రాత్రి మంత్రి వనిత మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో మనందరి లక్ష్యం గెలుపే కావాలని అన్నారు. దీనికి పెదబాబు స్పందిస్తూ తమ పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు. గోపాలపురం నియోజకవర్గంలో మళ్లీ వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ చెలికాని రాజబాబు, ఎంపీపీ బొండాడ మోహిని, జెడ్పీటీసీ చిగురుపల్లి శామ్యూల్, గుమ్మడి శ్రీను, బోరుగడ్డ రాజారావు, కిలారపు రుక్మిణీనాథ్ తదితరులున్నారు.